RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 13 ఫిబ్రవరి 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:214

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు 100 ఎకరాలు బదలాయించండి

గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి రండి

రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

## కేంద్ర నిధులతో కృష్ణా-వికారాబాద్ రైలు మార్గం నిర్మించండి

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు సీఎం ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టులకు 500 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తాం...

## అంతర్జాతీయ ప్రమాణాలతో మమూనురు ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించాలి..

పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

వార్తా 2 లో

# రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

**అక్రిడిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా**

**అర్హులందరికీ న్యాయం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్: రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు.

అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ శ్రీమతి సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్వో జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.

అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.

గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు.

2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు.

అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## ఉగాదికి సనత్‌నగర్ టిమ్స్

ఏర్పాట్లపై మంత్రి దామోదర్ రాజనర్సింహా రివ్యూ

మార్చి రెండో వారానికల్లా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశం

సిద్ధమైన 16 ఆపరేషన్ థియేటర్లు

రెడీగా సీటీ స్కాన్, ఎంఆర్ఐ మిషన్లు

గుండె ఆపరేషన్ల కోసం క్యాథ్‌ల్యాబ్

అవయవమార్పిడి కోసం ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్



వార్తా 3 లో

## 18 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు ధాన్యం తీసుకోండి

బాయిల్డ్ రైస్‌లో అయిదు శాతం నూకకు అనుమతించండి

2014-15 బకాయిలు రూ.1,468.94 కోట్లు విడుదల చేయండి

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి



వార్తా 3 లో



లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని గురువారంనాడు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి

## ఇండియా--అమెరికా వాణిజ్య ఒప్పందం అమలులోకి వస్తే వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటుంది మహేష్ కుమార్ గౌడ్




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఇండియా--అమెరికా ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కార్మిక, కర్షక సంఘాలు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించాయి. ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, దేశీయ పరిశ్రమలు, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు, రైతులు, కార్మికుల ప్రయోజనాలను పణంగా పెట్టే విధంగా ఏ వాణిజ్య ఒప్పందం ఉండకూడదని స్పష్టం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో విదేశీ కంపెనీలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో తీవ్ర ప్రభావాలు చూపుతాయని హెచ్చరించారు.



ఇండియా--అమెరికా వాణిజ్య ఒప్పందం అమలులోకి వస్తే వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటుందని, రైతుల ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్ పోటీకి గురై కనీస ధర కూడా దక్కకుండా పోవచ్చని కార్మిక, కర్షక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. కార్మిక హక్కులు, వేతన భద్రత, ఉద్యోగ రక్షణ అంశాల్లో స్పష్టత లేకుండా ఒప్పందాలు కుదుర్చుకోవడం సమంజసం కాదన్నారు. దేశీయ పరిశ్రమలను రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించకుండా విదేశీ దిగుమతులకు మార్గం సుగమం చేస్తే చిన్న వ్యాపారులు నష్టపోతారని ఆయన పేర్కొన్నారు. రైతు, కార్మిక వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా తీసుకునే ఏకపక్ష నిర్ణయాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సమర్థించదని తెలిపారు.

కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఈ ఒప్పందం ద్వారా కార్మిక చట్టాల్లో సడలింపులు, ప్రైవేటీకరణ వేగవంతం అవుతాయని భయం వ్యక్తం చేశారు. వ్యవసాయ సబ్సిడీలు, కనీస మద్దతు ధర వ్యవస్థపై ప్రభావం పడే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజాబలం

13 ఫిబ్రవరి 2026 శుక్రవారం

## చర్చపై వెనుకడుగు ఎందుకు

వివాదాస్పద అంశాలు తలెత్తినప్పుడు కూలంకషంగా చర్చించడానికి పార్లమెంట్ సరైన వేదిక కావాలని రాజనీతిజ్ఞులు అభిప్రాయపడుతుంటారు. కానీ ప్రస్తుతం అలాంటి వాతావరణం పార్లమెంట్ సమావేశాల్లో కనిపించడం లేదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ప్రధాని మోడీ ప్రసంగం లేకుండానే ఫిబ్రవరి 5న ఆమోదం పొందడం పార్లమెంట్ చరిత్రలో అనూహ్య ఘట్టం. దాదాపు 22 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ప్రధాని మోడీ ప్రసంగించకుండానే సభ వాయిదా పడడానికి సంబంధించి ప్రధాని మోడీ కొద్ది క్షణాల్లో ప్రసంగిస్తారనగా, కాంగ్రెస్ ఎంపిలు కొందరు ప్రధాని కుర్చీని చుట్టుముట్టి “అనూహ్యమైన చర్యలు” లేదా భౌతికదాడి చేసే అవకాశం ఉందనే కచ్చితమైన సమాచారం తనకు ఉందని స్పీకర్ ఓం బిర్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. సభలో గందరగోళం మధ్య ప్రధాని గౌరవానికి, భద్రతకు భంగం కలిగించే అవకాశం ఉందని, సభా మర్యాదలు దెబ్బతినకుండా ఉండేందుకు స్పీకర్ బిర్లానే ప్రధాని మోడీని సభకు రావద్దని విజ్ఞప్తి చేశారు. అంతేకాక సభలో ప్రధానికి హాని తలపెట్టే సూచనలు పరోక్షంగా కనిపించడంతో తానే ప్రధానిని రావద్దని ముందుగా హెచ్చరించానని స్పీకర్ బిర్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ భద్రతకు సంబంధించిన అంశాలు విపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ప్రస్తావించడం సభలో గందరగోళం సృష్టించింది. స్పీకర్ బిర్లా రాహుల్ గాంధీని తరువాత మాట్లాడ్డానికి ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. మరునాడు సభలో ప్రధాని మోడీ ఉంటే తాము రాహుల్ గాంధీ ప్రస్తావించిన అంశాలపై ప్రశ్నలు అడిగి ఉండేవారమని, దీనికి భయపడే ప్రధాని మోడీ సభకు రాలేదని విపక్షాలు ఆరోపించాయి. ప్రధానిని సభకు రావద్దని కోరడం ద్వారా సభా గౌరవాన్ని, నాయకుడి భద్రతను స్పీకర్ కాపాడారని బిజెపి నేతలు సమర్ధించుకున్నారు. లోక్‌సభ విపక్ష నాయకుడ్ని సభలో మాట్లాడనీయకపోవడం, మరోవైపు ప్రధాని మోడీ ప్రసంగించడానికి సభకు రానీయకపోవడం ఈ రెండూ పార్లమెంటరీ ప్రమాణాలకు వ్యతిరేకమైనవే. అంతేకాకుండా ప్రజాస్వామ్య జవాబుదారీతనానికి తిలోదకాలిచ్చినట్టే అవుతుంది. చర్చసమాధానం పార్లమెంట్ వ్యవస్థలో తప్పనిసరి. దీని ద్వారా కార్యనిర్వాహకవర్గం పార్లమెంట్‌కు జవాబుదారీ అవుతుంది. ప్రధాని కుర్చీ వద్ద అనూహ్యమైన సంఘటనలు జరుగుతాయని విశ్వసనీయమైన సమాచారం అందిందని అందుకే ప్రధానిని రావద్దని తాను విజ్ఞప్తి చేసినని చెప్పడం ఆక్షేపణీయమవుతోంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలపై ప్రధాని సమాధానంతోనే తీర్మానం కావలసి ఉందని పార్లమెంటరీ నిబంధనలు చెబుతున్నాయని, ఒకవేళ ప్రధాని ప్రసంగం లేకుండా చర్చలు ముగించాలని సభ నిర్ణయిస్తే ఆమేరకు ప్రత్యేక తీర్మానం సభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందవలసి ఉంటుందని నిబంధనలను ఆయన గుర్తు చేశారు. నరవణె పుస్తకం ముద్రణ అయిందా లేదా అన్నది ఇక్కడ ముఖ్యం కాదు. ఆ పుస్తకంలోని వివాదాస్పద అంశాలపై స్పీకర్ ముందు ప్రామాణీకరించాలని రాహుల్ సిద్ధపడ్డారు. అలాంటప్పుడు తప్పనిసరిగా రాహుల్‌ను సభలో చర్చకు అవకాశం ఇవ్వాల్సి ఉంది. ఆ పుస్తకంలో దేశ భద్రతకు సంబంధించిన తీవ్రమైన అంశాలు ప్రస్తావించి ఉన్నాయి. దీనిపై సభ్యులను చర్చించడానికి ఒప్పుకోకపోవడం జవాబుదారీ నుండి బాధ్యతను తప్పించుకోవడమే అవుతుంది. పార్లమెంట్ బయట రాహుల్ నరవణె పుస్తకం లోని వివాదాస్పద అంశాలను బయటపెట్టారు. అవి వాస్తవాలైతే కీలకమైన చర్చలకు అవకాశం ఇవ్వకుండా జవాబుదారీ కాకుండా రాజకీయ పెత్తనం ద్వారా తప్పించుకుందని స్పష్టమవుతుంది. దీనిపై సమగ్రంగా చర్చలు చేపట్టిన తరువాత ప్రధాని సమాధానంతో ముగింపు పలికితే రాహుల్ కానీ, విపక్షాలు కానీ నరవణె పుస్తకం లోని అంశాలుపై లేవదీసిన వాదనలు తప్పని నిరూపించడానికి ఒక సువర్ణావకాశం అయ్యేది. దీనికి భిన్నంగా మోడీ సమాధానం దాటవేయడం ద్వారా తన విమర్శకుల ఆరోపణలు నిజమేనన్న అపోహలు నిరూపించుకున్నట్టు అభిప్రాయం కలుగుతుంది. కీలకమైన ఇలాంటి అంశాలపై చర్చలు లేకుండా తప్పించుకోవడం పాలక వర్గాల్లో ప్రజాదరణ తగ్గుతుందనే భయం ఒక కారణం కాగా, పార్లమెంట్‌కు జవాబుదారీతనం లేని ధోరణిని సూచిస్తుంది. దీనివల్ల ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఈ నమ్మకం సన్నగిల్లే పరిస్థితి ఏర్పడుతుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలతో ఉభయ సభల కార్యకలాపాలకు తరచుగా అంతరాయం కలుగుతుండడం పరిపాటిగా వస్తోంది. సభలో తమను మాట్లాడనీయడం లేదని లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ మేరకు విపక్షాలు నోటీసులు ఇచ్చినట్టు త్వరలో ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీని స్పీకర్ ప్రసంగించడానికి అనుమతించలేదని, కాంగ్రెస్ ఎంపిలు, మహిళా నేతలను కించపరిచేలా విమర్శించిన బిజెపి ఎంపి నిషికాంత్ దూబేపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అందుకే ఈ అవిశ్వాస తీర్మానం తీసుకొస్తున్నట్టు తెలుస్తోంది. ఈ తీర్మానం తీసుకు రావాలంటే కనీసం వందమంది ఎంపిల సంతకాలు అవసరం. విపక్షాలు ఆ సంతకాల సేకరణలో నిమగ్నమైనట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ సమావేశం కూడా అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకుందని ఆయా వర్గాలు చెబుతున్నాయి.

# మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు 100 ఎకరాలు బదలాయించండి

### గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి రండి

### రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



మూసీ పునరుజ్జీవం.. రైలు మార్గాల మంజూరు... విమానాశ్రయాల పనులు వేగవంతమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది.. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడులతో గురువారం ముఖ్యమంత్రి వరుసగా భేటీ అయ్యారు. ఆయా ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు, భూ బదలాయింపులు.. నిధుల మంజూరును కోరుతూనే రాష్ట్ర ప్రభుత్వపరంగా ఇవ్వనున్నమద్దతు, భూ కేటాయింపులను కేంద్ర మంత్రులకు సీఎం వివరించారు.

ఢిల్లీ: ఈసా... మూసీ నదుల సంగమ స్థలిలో ప్రపంచస్థాయి విద్యా సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ కేంద్రంగా నిర్మించనున్నగాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. కేంద్ర మంత్రితో సౌత్ బ్లాక్‌లోని ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి గురువారం భేటీ అయ్యారు. సుస్థిర పట్టణాభివృద్ధి లక్ష్యాలతో పర్యావరణ హితంగా, స్వచ్ఛమైన నీటితో నది ప్రవహించేలా మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపడుతున్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 100 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా... మూసీ నదుల సంగమ స్థలిలో 1948లో జాతిపిత మహాత్మా గాంధీ చితభస్మాన్ని నిమజ్జనం చేసిన బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు సీఎం తెలియజేశారు. గాంధీజీ ఆశయాలైన శాంతి, ఐక్యత, సుస్థిరాభివృద్ధి, నిరాడంబర జీవనశైలిని అద్దం పట్టేలా గాంధీ సరోవర్ ప్రాజెక్టును నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టును ప్రపంచస్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మక, పర్యావరణ కేంద్రంగా నిలుపుతామని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో శాంతి చిహ్నం, జాతీయ మ్యూజియం, విజ్ఞాన కేంద్రం, చేనేత ప్రోత్సాహక కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కు ఫిబ్రవరి నెలాఖరులో చేసే శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీ కృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ఎస్.శ్రీనివాసరాజు, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## కేంద్ర నిధులతో కృష్ణా-వికారాబాద్ రైలు మార్గం నిర్మించండి

### రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

### హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టులకు 500 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తాం...

ఢిల్లీ: కృష్ణా-వికారాబాద్ రైలు మార్గాన్ని పూర్తిగా కేంద్ర నిధులతో చేపట్టాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ వ్యయాన్ని మొత్తాన్ని తామే భరిస్తామని ఇప్పటికే తెలియజేసిన విషయాన్ని సీఎం కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. ఈ మార్గంలోని టేకల్‌కోడ్ లో లైమ్ స్టోన్ నిక్షేపాలను గుర్తించామని.. సిమెంట్, జౌళి పరిశ్రమల కేంద్రంగా దానిని అభివృద్ధి చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు సీఎం కేంద్ర మంత్రికి తెలియజేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంతో పాటు



కర్ణాటకలోని పలు సిమెంట్ పరిశ్రమలకు సమీపంలో కృష్ణా ప్రాంతం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. కొడంగల్, టేకల్‌కోడ్, దౌల్తాబాద్‌లను పారిశ్రామిక జోన్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం వివరించారు.

హైదరాబాద్-చెన్నై (778 కి.మీ.), హైదరాబాద్-బెంగళూర్ (586 కి.మీ.), హైదరాబాద్-పుణే (556 కి.మీ.) హైస్పీడ్ రైలు కారిడార్లకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపంలో 500 ఎకరాల స్థలం కేటాయిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు తెలియజేశారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న శంషాబాద్ నుంచే హైస్పీడ్ రైలు మార్గాలని ప్రారంభించాలని సీఎం సూచించారు. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్ అమరావతి మీదుగా వెళుతుందని, అక్కడి నుంచి బందరు పోర్టుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. దాంతో డ్రైపోర్ట్ నుంచి బందరు పోర్టుకు సరకు రవాణా వేగవంతం అవుతుందని వివరించారు. హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-పుణే హైస్పీడ్ కారిడార్లు శంషాబాద్ నుంచే మొదలు పెడితే అది ట్రై జంక్షన్ అవుతుందని సీఎం రైల్వే మంత్రికి వివరించారు. ఈ మూడు కారిడార్లకు భూ సేకరణ వెంటనే చేపట్టి పనులు ప్రారంభించాలని రైల్వే శాఖ మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలత వ్యక్తం చేశారు. పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాంరెడ్డి, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీకృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ఎస్.శ్రీనివాస రాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, కేంద్ర పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో మమూనురు ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించాలి..

### పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



ఢిల్లీ: తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ కు సమీపంలో నిర్మించనున్న మామూనూరు ఎయిర్‌పోర్ట్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుతో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. మామూనూరు ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మామూనూరు ఎయిర్‌పోర్ట్‌లో కార్గో సేవలతో పాటు మెయింటెనెన్స్.. ఓవర్ హాల్ రిపేర్ (ఎంఓఆర్) సదుపాయాలు ఉండేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జౌళి, ఇతర పరిశ్రమలతో వరంగల్ నగరం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, వరంగల్‌కు దగ్గరలో రెండేళ్లకోకసారి ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క-సారలమ్మ జాతర మేడారంలో జరుగుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ ఉమ్మడి వరంగల్‌తో పాటు ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు కేంద్రంగా ఉంటుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. మామూనూరు నుంచి సాధ్యమైనంత త్వరగా విమాన రాకపోకలు సాగేలా పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం విజ్ఞప్తి చేశారు. ఆ విమానాశ్రయ ఏర్పాటుకు అదనంగా అవసరమైన 249.82 ఎకరాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. వెంటనే అనుమతుల మంజూరు చేయాలని కోరారు. మామూనూరు ఎయిర్‌పోర్ట్ పనుల ప్రారంభానికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను అక్కడకు పంపిస్తానని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాంరెడ్డి, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీకృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ఎస్.శ్రీనివాస రాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, కేంద్ర పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## ఒకేసారి నలుగురు మంత్రులకు బెదిరింపులు

విజయవాడ,ఫిబ్రవరి 12 అసెంబ్లీ సమావేశాల సమయంలో నలుగురు మంత్రులకు మావోయిస్టుల నుంచి బెదిరింపులు లేఖలు కలకలం రేపాయి. రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, సత్య కుమార్ యాదవ్, కందుల దుర్గేష్‌లకు మావోయిస్టుల నుంచి బెదిరింపు లేఖలు వచ్చాయి. ఈ పరిణామంతో అప్రమత్తమైన నిఘా వర్గాలు విచారణ ప్రారంభించాయి. మావోయిస్టుల పేరిట వచ్చిన ఈ బెదిరింపు లేఖల వార్త చూసి తన కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని, స్నేహితులు, శ్రేయోభిలాషుల నుంచి పెద్ద ఎత్తున ఫోన్లు వచ్చాయని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మావోయిస్టుల లేఖ అంశంపై మంత్రి కందుల దుర్గేష్ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్‌చాట్ సందర్భంగా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను నిర్వహిస్తున్నది పర్యాటక శాఖ వంటి చిన్న శాఖ అని, తనకు మావోయిస్టులు లేఖలు రాయాల్సినంత పెద్ద వివాదాలు ఏముంటాయని ఆయన ప్రశ్నించారు. వ్యక్తిగతంగా గానీ, శాఖాపరంగా గానీ తాము ఎక్కడా ఎలాంటి తప్పులు చేయలేదని కందుల స్పష్టం చేశారు. సాధారణంగా మావోయిస్టుల నుంచి వచ్చే లేఖల శైలి ఇలా ఉండదని, ఎవరో కావాలని ఉద్దేశపూర్వకంగానే తప్పుడు లేఖలు సృష్టించి ఉంటారని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ బెదిరింపుల లేఖలపై మంత్రులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ లేఖ వెనుక ఉన్న కుట్రను, అసలు కారకులను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. మంత్రుల భద్రతను పర్యవేక్షించే అధికారులు కూడా ఈ లేఖల అసలు మూలాలను ఆరా తీస్తున్నారు. కేవలం భయాందోళనలు సృష్టించేందుకే గుర్తుతెలియని వ్యక్తులు ఇటువంటి చర్యలకు పాల్పడి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. మావోయిస్టుల లేఖలు వచ్చిన కారణంగా ఆ నలుగురు మంత్రుల నివాసాల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# త్రై కార్పొరేషన్ ప్రజలకు సుపరిపాలన అందించాలి

## రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక అధికారి జయేష్ రంజన్

## ప్రజా ఆకాంక్షలు నెరవేర్చేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలి.





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ 12, ఫిబ్రవరి 2026త్రై కార్పొరేషన్ ప్రజలకు సుపరిపాలన అందించాలనీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ అధికారులకు సూచించారు.

జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ అనంతరం తొలి సాధారణ స్టాండింగ్ కమిటీ గురువారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారి అధ్యక్షతన మొట్టమొదటి స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది.

మూడు ఎజెండా అంశాలపై చర్చించారు.

కోర్ అర్బన్ రీజియన్ (జఖ=జు) పునర్వ్యవస్థీకరణ, సైబరాబాద్, మల్కాజిగిరి, గ్రేటర్ హైదరాబాద్‌గా మూడు మున్సిపల్ కార్పొరేషన్ల ఏర్పాటు. శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు జీహెచ్ఎంసీ పరిధిలో కొనసాగింపు.

ప్రతి కార్పొరేషన్‌కు ప్రత్యేక కార్పొరేట్ హోదా, చట్టబద్ధ హక్కులు ,

సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు సిబ్బంది కేటాయింపు.

సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు తలా రూ.500 కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయింపు వంటి మూడు ప్రతిపాదనలకు స్టాండింగ్ కమిటీ అమోదం తెలిపింది.

అనంతరం పారిశుధ్యశీ,

ఘన వ్యర్థాల నిర్వహణ, డంపింగ్ యార్డు లు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు, వాటర్ లాగింగ్ పాయింట్ లు, పరిష్కారం,

మౌలిక సదుపాయాలు, కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లకు సిబ్బంది కేటాయింపు,

ా=ఞూ,ాచీఞూ, ఎ -- సిటీ,

మాన్ సూన్ సన్నద్ధత,

వీధి లైట్ల పనితీరు, పబ్లిక్ గ్రీవెన్స్ రెస్పాన్స్ మెకానిజం,

రోడ్ సెఫ్టీ డ్రైవ్

వంటి పనుల పురోగతి పై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారి కి వివరించారు.

అనంతరం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ కమిషనర్ , అదనపు కమిషనర్ లు, జోనల్ కమిషనర్ లు , విభాగాల ఉన్నతాధికారులకు నగరంలో పౌర సేవలను మరింత మెరుగుపరిచేందుకు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు దిశా నిర్దేశం చేశారు.

క్యూర్ పరిధిలోని మూడు కార్పొరేషన్ ల నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు లభించిన గొప్ప అవకాశంగా అధికారులు భావించాలని చెప్పారు. ప్రజలకు మరింత చేరువుగా అందుబాటులో ఉంటూ వేగంగా సేవలందించే ఉద్దేశంతో ప్రభుత్వం జోనల్ లను పునర్వ్యవస్థీకరించిందన్నారు. చిత్తశుద్ధి , అంకితభావంతో పనిచేస్తూ

ఆరు నెలల్లో ఈ వ్యవస్థను పటిష్టం చేస్తూ ఎన్నడూ చేయలేని విధంగా ప్రజలే కేంద్ర బిందువుగా, ప్రజా సమస్యల పరిష్కారమే ఇతివృత్తంగా ప్రభావంతంగా పని చేయాలన్నారు.

సర్కిల్ , వార్డుల లో క్షేత్ర స్థాయిలో అర్బన్ గవర్నెన్స్ లో

అమేజింగ్ చేంజ్ తీసుకురావాలి అన్నారు.

రానున్న 6 నెలలు వర్కింగ్ సీజన్ కావున ా=ఞూ, ాచీఞూ, ఎ -- సిటీ పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. నాలా ల డీ సిల్టింగ్ పనులను త్వరగా ప్రారంభించాలని చెప్పారు.

నగరంలో గుంతలు లేకుండా, స్ట్రీట్ లైట్ లు వెలిగేలా చూడాలన్నారు.

సీజీజీ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్

జీహెచ్ఎంసీ మూడు కార్పొరేషన్ గా పునర్వ్యవస్థీకరణ అయిన నేపథ్యంలో అస్సెట్, లయబిలిటీ లు, మ్యాన్ పవర్ ను తార్కికంగా మూడు కార్పొరేషన్ లకు కేటాయించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు ప్రత్యేక అధికారి తెలిపారు.

కేటాయింపులు, ఒప్పందాలు వంటి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా స్టడీ చేసి శాస్త్రీయంగా కేటాయింపులు వచ్చే 10 రోజుల్లో టాస్క్ ఫోర్స్ చేయనుందని తెలిపారు.

ఇన్ స్టంట్ రిజల్ట్స్.... విజిబుల్ ఇంపాక్ట్

ఐటీ సహా కొన్ని శాఖల్లో మంచి పనితీరు కనబరిచిన ఫలితాలు రావాలంటే కొంత కాలం వేచి చూడాల్సి వస్తుందన్నారు. కార్పొరేషన్ లో చక్కగా పనిచేస్తే చాలా మట్టుకు ఇన్ స్టంట్ రిజల్ట్స్.... విజిబుల్ ఇంపాక్ట్ ఉంటుందన్నారు. అర్బన్ గవర్నెన్స్ లో మార్పు తెచ్చేందుకు ఆరు నెలలు సమయం సరిపోతుందనీ ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి గారు క్యూర్ ఏరియాలో సుపరిపాలన అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రభుత్వ సహకారంతో పాటు మీకు కమిషనర్ ఆర్ వి కర్ణన్ నేతృత్వంలో గుడ్ లీడర్ షిప్ ఉంది. క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలను తీసుకొచ్చేందుకు అంకితభావంతో కృషి చేయండనీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కార్యదర్శి తెలిపారు.

కమిషనర్ కర్ణన్ ... రిజల్ట్ ఓరియెంటెడ్ పర్సన్

జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ స్ట్రాంగ్ పర్సన్ ... రిజల్ట్ ఓరియెంటెడ్ పర్సన్ అంటూ కమిషనర్ కర్ణన్ ... రిజల్ట్ ఓరియెంటెడ్ పర్సన్ మెచ్చుకున్నారు.

ఆరోగ్య శాఖ ఫుడ్ సేఫ్టీ విభాగం కమిషనర్ గా ఒత్తిళ్లను ఆహార పదార్థాల కల్తీ కట్టడికి తీసుకున్న చర్యలు మనం చూసాం. ఖమ్మం సహా పలు జిల్లాల కలెక్టర్ గా పనిచేస్తూ తమ ప్రత్యేకతను చాటుకున్నారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ గా సంవత్సర కాలంగా పనిచేస్తూ జిహెచ్ఎంసి లో పురపాలికల విలీనం, పునర్వ్యవస్థీకరణ, మూడు కార్పొరేషన్ల ఏర్పాటు వంటి క్లిష్ట అంశాలను తనదైన నేర్పుతో సులభంగా చేశారు. గుడ్ ఆఫీసర్ కర్ణన్ నేతృతంలో మంచి ఫలితాలను సాధించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు.

పారిశుద్ధ్య పోటీలు...

చేంజ్ మేకర్ లకు ఆర్థిక ప్రోత్సాహకాలు

పారిశుద్ధ్యం మరింత మెరుగుపరిచేందుకు మూడు కార్పొరేషన్ల కు పారిశుధ్యం అంశంలో పోటీలను నిర్వహించనున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు.

గార్బేజి వల్నరబుల్ పాయింట్ లేని వార్డులు, సర్కిల్, కార్పొరేషన్లను తీర్చిదిద్దిన అధికారులకు ప్రశంస పత్రాలు , ఆర్థిక నగదు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ అంశాల్లో క్రియాశీలక భాగస్వామ్యమైన కార్పొరేటర్లు, ఎన్జీవోలు, అధికారులు, వ్యక్తులకు కూడా ప్రశంస పత్రాలు అందిస్తామన్నారు.

సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, అదనపు కమిషనర్ లు కే ఏ మంగతాయారు, కే సత్యనారాయణ,

జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, ప్రియాంక అల, ఎన్ రవి కిరణ్, ఎస్ శ్రీనివాసరెడ్డి , జి ముకుంద రెడ్డి , జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, ఈడి ఎన్ సామ్రాట్ అశోక్ , చీఫ్ ఇంజనీర్ రత్నాకర్ , జ్యోతి

సి సి పి కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాదికి సనత్‌నగర్ టిమ్స్

## ఏర్పాట్లపై మంత్రి దామోదర్ రాజనర్సింహ రివ్యూ



పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్ (TIMS) ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఉగాది పండుగ రోజున ఈ హాస్పిటల్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈలోగా సివిల్ పనులు, ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ అన్నీ పూర్తి చేసి, హాస్పిటల్‌ను వైద్య సేవలు అందించేందుకు సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో టిమ్స్ సనత్‌నగర్ పనుల పురోగతి, డాక్టర్లు, సిబ్బంది నియామకంపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపీ రూమ్‌లు, డయాగ్నస్టిక్స్, ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. 1000 బెడ్ల కెపాసిటీతో నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్‌లో మౌలిక వసతుల కల్పన తుది దశకు చేరుకుందని అధికారులు మంత్రికి వివరించారు. హాస్పిటల్ అత్యంత కీలకమైన 16 ఆపరేషన్ థియేటర్లు (OTs) శస్త్రచికిత్సలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రోగ నిర్ధారణ కోసం అత్యాధునిక సీటీ స్కాన్ (CT Scan), ఎంఆర్ఐ (MRI), డిజిటల్ ఎక్స్-రే మిషన్ల ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఇన్‌స్టాలేషన్ జరుగుతోందన్నారు. మార్చి రెండో వారం నాటికి అన్ని పనులు, ఎక్విప్‌మెంట్ ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్ ప్రారంభమయ్యే నాటికి టెక్నీషియన్లకు, సిబ్బందికి ట్రైనింగ్ కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

సనత్‌నగర్ టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ కేర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌గా తీర్చిదిద్దాలని గతంలోనే అధికారులకు మంత్రి సూచించారు. ఇందుకు అనుగుణంగా అన్నిరకాల గుండె సంబంధిత ఆపరేషన్లు చేసేలా, అవయవమార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించేలా క్యాథల్యాబ్స్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ థియేటర్ల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. క్యాథల్యాబ్ ఏర్పాటు పనులు చివరి దశలో ఉన్నాయని, ఓటీలు ట్రయల్ రన్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. నగరంలోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్‌పై పెరుగుతున్న రోగుల ఒత్తిడిని తగ్గించేందుకు టిమ్స్ సనత్‌నగర్ ప్రధాన భూమిక పోషిస్తుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఆయా హాస్పిటళ్లలో శస్త్రచికిత్సల కోసం నెలల తరబడి వేచి చూస్తున్న రోగులను ఇక్కడికి రిఫర్ చేసి, త్వరితగతిన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. దీనికి సంబంధించి ఆయా హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు.

నాన్ మెడికల్ సర్వీసెస్‌పై స్పెషల్ ఫోకస్

హాస్పిటల్ నిర్వహణకు అవసరమైన ప్రొఫెసర్లు, డాక్టర్లు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరా తీశారు. పూర్తిగా కొత్త హాస్పిటల్ అయినందున.. డీఎంఈ, నిమ్స్ పరిధిలోని సీనియర్ డాక్టర్ల సేవలను సనత్‌నగర్ టిమ్స్‌లో వినియోగించుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాగే, పారిశుధ్యం, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ సేవలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విషయంలో ఇప్పటికే నగరంలోని పలు కార్పొరేట్ హాస్పిటల్స్, నిమ్స్, ఎయిమ్స్‌లో అనుసరిస్తున్న పద్ధతులను డీఎంఈ నేతృత్వంలోని కమిటీ అధ్యయనం చేసి, నివేదిక అందజేసింది. ఆయా హాస్పిటల్స్‌లో అవలంభిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ విధానాలనే టిమ్స్‌లోనూ అమల్లోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. మెడికల్ సర్వీసెస్‌తో పాటు సానిటేషన్, సెక్యూరిటీ వంటి నాన్ మెడికల్ సర్వీసెస్ విభాగాలు కూడా పటిష్టంగా ఉండాలని మంత్రి ఆదేశించారు.

టెక్నాలజీతో మెరుగైన సేవలు..

రోగులకు ఓపీ (OP) రిజిస్ట్రేషన్ నుంచి డిశ్చార్జి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ-హెచ్ఎంఐఎస్ (e-HMIS) సాఫ్ట్‌వేర్ ద్వారా సేవలను అనుసంధానించాలని మంత్రి సూచించారు. రోగులకు, వారి సహాయకులకు నాణ్యమైన భోజనం అందించేందుకు సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. మార్చి 15 నాటికి పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులన్నీ పూర్తి చేసి, ఉగాది నాటికి హాస్పిటల్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

## యాసంగి ధాన్యం సేకరణ గడువు రెండు నెలలు పొడిగించండి



ఢిల్లీ: వానాకాలం పంటకు (2025-26 సీజన్) సంబంధించి తాము అదనంగా సేకరించిన 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎఫ్‌సీఐ తీసుకోవాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కలిశారు. వానా కాలం పంటకు సంబంధించి 53.73 లక్షల మెట్రిక్ టన్నులకు (ఎల్ఎంటీ) అనుమతించారని.. కానీ భారీగా పంట ఉత్పత్తి కావడంతో అదనంగా 18 ఎల్ఎంటీలు తాము సేకరించినందున ఆ మొత్తాన్ని 10 శాతం నూకతో ఎఫ్ సీఐ సేకరించాలని కేంద్ర మంత్రికి వారు విజ్ఞప్తి చేశారు. 2024-25 యాసంగి పంటకు సంబంధించి 5 శాతం నూకతో అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి జోషిని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. 2024-25 వానా కాలం పంటకు సంబంధించి కస్టమ్స్ మిల్లింగ్ రైస్‌కు ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ వరకు గడువు నిర్దేశించారని, దానిని మరో రెండు నెలలు పాటు పొడిగించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) 2014-15 వానా కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని సీఎం, రాష్ట్ర మంత్రి కోరారు. నాడు అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. నాడు సేకరణకు తాము రుణం తీసుకున్నామని.. దానికి వడ్డీ రూ.2 వేల కోట్లకుపైగా పెరిగిందని తెలియజేశారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021, మే నుంచి 2022, మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో చినజీయర్

### చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో సుఫల రైతు యాత్ర

విజయవాడ వీరవల్లి కృష్ణ మిల్కు యూనియన్ ఫ్యాక్టరీలు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో చినజీయర్ ముఖాముఖి నిర్వహించారు. ఆర్గానిక్ పద్ధతిలో పంటలు పండించే రైతులకు కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సహకరిస్తామని అన్నారు. చినజీయర్ మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ చరిత్రలో సువర్ణ అధ్యాయం. శ్వేత విప్లవంలో కృష్ణ మిల్క్ యూనియన్లో ఆదర్శంగా నిలిచింది. మరో హరిత విప్లవం తీసుకురాబోతోంది. డెయిరీ.. ఆగ్రో కార్యక్రమాలు రెంటిని యూనియన్ సమ్మిళతంగా చేయబోతోంది మన ప్రాంతాల్లో పండిన పంటలకు సరైన ధర వచ్చేలా చేసే బాధ్యతను కృష్ణ మిల్క్ యూనియన్ వేసుకుంటుంది. ఇది ఇతరులకు ఆదర్శం కావాలని అన్నారు. ఎరువులు పురుగుల మందులు వాడకుండా పండిస్తాం అంటున్న రైతులకు మార్కెటింగ్ భరోసాను కృష్ణ మిల్క్ యూనియన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. ఇలాంటి భరోసా ప్రభుత్వాలు ఇవ్వాలి. కానీ వారికి ఉండే ఇబ్బంది వారికి ఉంది. పంట నాణ్యత ఆధారంగానే విలువ ఉంటుంది. మంచి ధర వస్తుంది. కృష్ణ జిల్లాలో ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం ఇతర చోట్లకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సేంద్రీయ వ్యవసాయ సాగుదారులతో చినజీయర్ స్వామి ప్రతిజ్ఞ చేయించారు. ..

# నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాల్సిందే

## కార్మికుల జీవితాలతో చెలగాట మాడొద్దు

## దేశవ్యాప్త సమ్మెలో కదం తొక్కిన కార్మిక వర్గం

## సిఐటియు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి జయరాజు




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** :కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతుందని, సిఐటియు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి,జయరాజు, అన్నారు,ఈ సందర్భంగా దేశవ్యాప్త సమీపంగా జోగుపేటకు,ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను, రద్దు చేయాలని విద్యుత్ స్వరం చట్టం 2025, వి బి జి రామ్ జి చట్టం, మరియు విత్తన సువర్ణ బిల్లు ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను తక్షణశీ ఉపసంహరించుకోవాలని, డిమాండ్ చేశారు,స్వాతంత్రం రాకముందే పోరాడి తెచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేయడం చాలా దుష్టకరమని, తక్షణమే యధావిధిగా కార్మిక చట్టాలు కొనసాగించాలని అన్నారు, కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ,పీఎఫ్, కల్పించాల్సిన ప్రభుత్వాలు ఆ రకంగా ఆలోచించకపోవడం చాలా దుర్మార్గం అని,తక్షణమే పెరిగిన ధరల కనుగుణంగా కార్మికులకు కనీస 26 వేల రూపాయలు చెల్లించాలని, డిమాండ్ చేశారు,లేబర్ కోర్స్ రద్దు చేయకుంటే రాబోయే రోజుల్లో కార్మిక వర్గం కర్షకవర్గం ఐక్య పోరాటాలతో ప్రభుత్వాలకు పతనం తప్పదని హెచ్చరించారు, ఈ






కార్యక్రమంలో సిఐటియు ఆందోళన డివిజన్ కార్యదర్శి శ్రీ విద్యాసాగర్, పుల్కల్ మండల బాధ్యులు కృష్ణ,వట్టిపల్లి మండల బాధ్యులు నరేందర్ గౌడ్,అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు ఇందిరమ్మ, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు యశోద, ఐకెపి వివో ఎలా జిల్లా అద్యక్షులు ఆంజనేయులు, మల్లయ్య, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఆశా వర్కర్స్, ఐకెపి వివోలు, గ్రామపంచాయతీ కార్మికులు, కంపెనీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, హాస్పిటల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు,

# పట్లూర్ గ్రామపంచాయతీలో సామాజిక భద్రత పథకాల గురించి వివరిస్తున్న బ్యాంకు అధికారులు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 12 ( ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ పరు శు రాం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశానికి హాజరైన బ్యాంకు అధికారులు సామాజిక భద్రత పథకాల గురించి మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం గురించి ప్రమాద బీమా యోజన వార్షిక ప్రీమియం 20 రూపాయలు మాత్రమే వయోపరిమితి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు ప్రీమియం క్లైమ్ 2 లక్షల రూపాయలు ప్రమాద బీమా యోజన పథకం కింద వర్తిస్తుందని తెలిపారు మరియు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద జీవిత బీమా యోజన వార్షిక ప్రీమియం 436 మాత్రమే రెండు లక్షల రూపాయలు బీమా వర్తిస్తుంది వయోపరిమితి 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు వర్తిస్తుంది కాబట్టి ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ తెలిపారు సుకన్య సమృద్ధి పథకం మీ చిన్నారి భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంటుంది ఇది చాలా మంచి పతకమని పది సంవత్సరాల లోపు బాలికలు ఈ పథకానికి అర్హులని ఇలాంటి పథకాలు చిన్నారి బాలికల కు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు మరియు ప్రతి ఒక్కరు కూడా కేవైసీ తప్పకుండా చేయించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరుశురాం, ఉప సర్పంచ్ అఖిల్, బ్యాంకు మేనేజర్, బ్యాంకు క్యాషియర్, ఫీల్డ్ ఆఫీసర్, చందు,సిబ్బంది, వార్డు నెంబర్ నందు ప్రకాష్, గ్రామ సెక్రెటరీ గోపాల్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పంచలింగాల్ లో ఉల్లిగడ్డ అంటేనే ఫేమస్

# అడుగంటిన ధరలు ఆగమై పోతున్న రైతు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామంలో ఉల్లిగడ్డ అంటేనే ఫేమస్ విలేజ్ కానీ ఈనాడు భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి నాట్లు వేసి నీళ్లు పెట్టి న రైతన్న గిట్టుబాటు ధర లేక ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో రైతు విలపిస్తూ ఆవేదన వ్యక్తపరుస్తున్నట్టు కవ్వ రైతు మేతరి దేవదానం తెలిపారు ,భారతదేశం అంటేనే సంపన్న దేశం భారతదేశం అంటేనేభాగ్యసీమ అంటారు కానీ ఈనాడు తెలంగాణలో ఉల్లి గడ్డ వేసిన రైతులు లగోడి పైసలు ఎలక చాలీ చాలని పరిస్థితుల్లో కుటుంబాలు ఎల్లతీస్తున్నామని ఆవేదన వ్యక్తపరిచారు రైతు బంగారం కొనడానికి వెళ్తే ఆకాశమంత ఎత్తు అవధులు లేని రేటు ఉంటుంది కానీ రైతు పండించిన పంటకి నికాసై న రేటు లేదు పండించిన పంటకు విలువేలేదు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ అధికారులు రైతు పక్షాన మాట్లాడి గిట్టుబాటు ధరలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఉల్లిగడ్డ రైతులు ఆవేదన వ్యక్తపరిచారు

# దార్లపల్లి పార్కులో పరిసరాలుపరిశుభ్రత పర్యవేక్షిస్తున్న గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాల్రాజ్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం దార్లపల్లి గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత పార్కులో పరిశుభ్రత నర్సరీలో మొక్కలకు నీళ్లు పోయడం చెట్ల చుట్టుపక్కల పరిశుభ్రం చేయడం తొలకరి వర్షాలకు మొక్కలు సిద్ధపరుస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాలరాజు తెలిపారు గ్రామ అభివృద్ధి గురించి గ్రామ సంక్షేమం గురించి గ్రామ ప్రజలతో ఎప్పటికప్పుడు చర్చించి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు గ్రామ సర్పంచ్ గా నా వంతు గ్రామానికికృషి చేస్తానని గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాలరాజు తెలిపారు

# ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగేందుకు గట్టి భద్రత కల్పిస్తున్న వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా,




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజాబలం)** ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగేందుకు గట్టి భద్రత తీసుకుంటున్నట్టు వికారాబాద్ జిల్లా ఎస్పీ తెలియజేశారు. విజయోత్సవ,బైక్ ర్యాలీలు, బాణసంచా కాల్చడం, డి జెలు సౌండ్, సిస్టమ్‌లు, నిషేధించబడ్డాయి అని తెలిపారు కౌంటింగ్ కేంద్రాల చుట్టూ సెక్షన్ 144 సి ఆర్ పి సి అమలులో గట్టి భద్రత ఉంటుందని తెలిపారు

## ఓట్ల లెక్కింపు కు అంతా సిద్ధం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి**గురువారం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13 వ తేదీన శుక్రవారం జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు.

గురువారం జిల్లా కేంద్రం లోని ఎ్రా కార్యాలయం లోని ఌవీజ గోడౌన్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఌూ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ లతో కలసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని కామారెడ్డి , ఎల్లారెడ్డి, బాన్సువాడ , బిచ్కుంద లలో ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

నాలుగు మున్సిపాలిటీలలో కౌంటింగ్ సిబ్బంది

89 మంది సూపర్వైజర్లు, 178 మంది కౌంటింగ్ అసిస్టెంట్లను నియమించడం జరిగిందని,

కామారెడ్డి ఎన్నికల కౌంటింగ్ కొరకు సిబ్బంది 38 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 114 మంది కౌంటింగ్ సహాయకులు, వార్డులు 49 రెండు రౌండ్లు మొదటి రౌండ్ లో 32, రెండవ రౌండ్ లో 17 లెక్కింపు ఉంటుందని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు.

అంతకుముందు కౌంటింగ్ సిబ్బంది కి శిక్షణ తరగతులు నిర్వహించి మాస్టర్ ట్రైనర్ల తో అవగాహన కల్పించారు

ఈ కార్యక్రమం లో తీసీ వీణ, తహసీల్దార్లు, ఌూ, తదితరులు, పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారిణి చే జారీ చేయనైనది.

## జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్--2025 (2వ ఎడిషన్) ఘనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి**కామారెడ్డి జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్--2025 టోర్నమెంట్ల 2వ ఎడిషన్ గురువారం ఇందిరాగాంధీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ విక్టర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చీఫ్ మినిస్టర్స్ కప్ వంటి పోటీలు గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చాటుకునే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు..

ఈ సందర్భంగా ఈ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మొదటగా కబడ్డీ ఆడుతూ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు వెంకటేశ్వర్లు గౌడ్, తీసీ వీణ, తహసిల్దార్ జనార్ధన్, జూస మెప్మ , కోచ్,లు, క్రీడాకారులు , తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి కన్ను పోయేల చితక్కొట్టిన అంగన్వాడీ టీచర్



రాజన్న సిరిసిల్ల అల్లరి చేస్తున్నాడని బాలుడి కన్ను పోయేలా అంగన్వాడీ టీచర్ కొట్టింది. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో తమ కుమారుడు విద్వాన్ను అంగన్వాడీ కేంద్రంలో వదిలేసి తమ పనులు చేసుకునేందుకు కొంపెల్లి లక్ష్మి, విజయ్ కుమార్ దంపతులు వెళ్లారు. తరువాత అంగన్వాడీ టీచర్ రాణి, తమ కుమారుడికి జ్వరం వచ్చిందని, ఇంటికి తీసుకెళ్లాలని బాలుడి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పింది. అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి చూసేసరికి, బాలుడి కంటికి, చేతులకు తీవ్ర గాయాలు ఉండడం గమనించి, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు అంగన్వాడీ టీచర్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విశ్వవిద్యాలయాల్లో తుకిడే గ్యాంగులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12, (న్యూస్ పల్స్) ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ భారత వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్రంగా ఉంటూ వచ్చింది. తుకిడే గ్యాంగులు ఇందులోనే ఉన్నాయి. పాకిస్తాన్ అనుకూల నినాదాలు బలంగా వినిపించేవి. అక్కడి ప్రొఫెసర్లు కూడా తప్పుడు చరిత్రను నేర్పించారు. పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థుల మైండ్ మార్చి రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. అయితే ఈ యూనివర్సిటీలో కనీ విని ఎరుగని సంఘటన జరిగింది. ఈ యూనివర్సిటీలో విద్యార్థుల ఇష్టారాజ్యం కొనసాగేది. కానీ, గతంలోలాగా ఇప్పుడు నడదు అని అధికారులు షాక్ ఇచ్చారు.గతేడాది నవంబర్ 20న యూనివర్సిటీ లైబ్రరీలో విద్యార్థులు ఫేసియల్ రికగ్నిషన్ వ్యవస్థను ధ్వంసం చేశారు. ఆవేశ ప్రసంగాలు చేశారు. అడ్డుకోబోయిన ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లపై దాడి చేశారు. అయితే తాము ఏం చేసినా చెల్లుతుందనే విధంగా వ్యవహరించారు. కానీ, అధికారులు దీన్ని తీవ్రంగా తీసుకుని ప్రొక్టోరియల్ విచారణ ఆదేశించారు.విచారణ నివేదిక అందిన తర్వాత అధికారులు చర్యలు మొదలు పెట్టారు. ఫిబ్రవరి 8న ఐదుగురు విద్యార్థులపై ఏడాది రస్టికేషన్ విధించారు. వీరిలో స్టూడెంట్స్ యూనియన్ సెక్రటరీ గోపిక బాబు, అధ్యక్షురాలు అతిథి మిశ్రా, సునీల్ యాదవ్, డానిస్ అలీ, నితీష్ కుమార్ ఉన్నారు. ఫిబ్రవరి 13 వరకు వర్సిటీ ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఆదేశించారు. శిక్ష పూర్తయిన తర్వాత కూడా రూ.19 వేల జరిమానా చెల్లించాలని పేర్కొన్నారు.జేఎన్‌యూలో భారత వ్యతిరేక కార్యకలాపాలు, తప్పుడు చరిత్ర బోధన, పాక్ అనుకూల నినాదాలు గతంలో సంచలనం చేశాయి. అధికారులు రాజకీయ జోక్యాలు ఆగమాత్రమే కారణంగా కఠిన చర్యలు తీసుకున్నారు. ఆశ్రయం ఇచ్చినవారిపై కూడా చర్యలు హెచ్చరిక. అయితే విద్యార్థులపై చర్యలను నిరసిస్తూ ఒకరోజు బంద్ పాటించారు. కానీ, ఈ చర్యలు జేఎన్‌యూలో మార్పు తీసుకువస్తాయని నిపుణులు భావిస్తున్నారు.

# తెరపైకి షుగర్ మమ్మీలు...

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ఒక మనిషి ప్రకృతి సిద్ధంగా నడుచుకుంటే అన్ని బాగానే ఉంటాయి. విధానాలపరంగా వ్యవహరిస్తే ఇబ్బందులు అనేవి తలెత్తకుండా ఉంటాయి. అదే మనిషి డబ్బు మాయలో పడి.. స్టేటస్ సింబల్ మాయలో పడి ప్రకృతికి విరుద్ధంగా నడుచుకుంటే.. ఆ తర్వాత అన్ని ప్రతికూల ఫలితాలు వస్తుంటాయి.డబ్బు అనేది మనిషిని ఆడిస్తూ ఉంటుంది. అవసరాలనేవి మనిషివిని మరోవైపు నడిచేలా చేస్తాయి. డబ్బు లేకుండా మనిషి జీవించలేడు. అవసరాలు తీరకుండా మనుగడ సాగించలేడు. డబ్బు అనేది కొంతమందికి ప్రాధాన్యమైన అవసరమైతే.. మరికొందరికి జీవితం. ప్రాధాన్యమైన అవసరం లాగా డబ్బులు భావించేవారు జీవితాన్ని సుఖవంతంగా సాగిస్తుంటారు. కానీ జీవితమే అనుకునే వారు మాత్రం డబ్బు చుట్టూ పరిభ్రమిస్తుంటారు.డబ్బు చుట్టూ పరిభ్రమించడం మొదలైతే ఆ తర్వాత మనిషి తన ఆకృతిని.. తన అలవాట్లను.. తన వ్యవహారాలను పూర్తిగా మార్చుకోవాల్సి ఉంటుంది. డబ్బు కోసం "మనీ"షిగా మారాల్సి ఉంటుంది. డబ్బు అనేది మనిషిని ఆడించిన తర్వాత.. మనిషి చాలా వాటికి దూరమవుతూ ఉంటాడు. అందులో సంసార జీవితం కూడా ఉంటుంది.డబ్బు, కెరియర్, ఆస్తుల సంపాదన వ్యవహారాలు మనిషిని ఊపిరి తీసుకోకుండా చేస్తున్న నేపథ్యంలో చాలామంది 30 సంవత్సరాలు దాటేవరకు కూడా పెళ్లి చేసుకోవడం లేదు. గతంలో ఈ జాబితాలో పురుషులు ఉండేవారు. ఇప్పుడు మహిళలు కూడా చేరిపోయారు.పురుషులలో రిచ్ డాడిస్ అనేవారు విపరీతమైన కరువులో ఉంటారు. సో కాల్డ్ రిచ్ షుగర్ డాడీస్ 40 నుంచి 50 సంవత్సరాలు వచ్చేదాకా పనిచేస్తూనే ఉంటారు. కెరియర్ కోసం కష్టపడుతూనే ఉంటారు. ఎప్పుడో వారి వయసులో 15 సంవత్సరాల ప్రాయం ఉన్నప్పుడు కోరికలు మొదలవుతాయి. కనీసం 30 సంవత్సరాలు వచ్చేదాకా పెళ్లి కూడా చేసుకునే అవకాశం ఉండదు. వివాహం తర్వాత కోరికలు తీసుకోవడానికి సమయం ఉండదు. జుట్టు తెల్లగా అయ్యేవరకు సంపాదనలోనే అసలు కాలం కాస్త పూర్తవుతుంది. అప్పటికి వయసు అయిపోతుంది. శరీరానికి షుగర్ అనేది తగిలిన తర్వాత.. ఆ డాడి లకు షుగర్ బిడ్డలు తగులుతుంటారు. అందుకే షుగర్ కావాలని శరీరం కోరుతూ ఉంటుంది. వివాహం చేసుకొని డాడీలు అవ్వకుండా.. వయసు పెరిగిన తర్వాత షుగర్ కోసం తాపత్రయపడుతుంటారు. ఇక్కడ ఈ షుగర్ దాడిలతో వ్యవహారం సాగించేవారు కూడా అదే సమస్యతో ఉంటారు.షుగర్ డాడి ల గురించి తెలుసుకున్నాం కదా.. ఇప్పుడు షుగర్ మమ్మిల గురించి కూడా మాట్లాడుకోవాలి. పైన చెప్పిందే వీరికి కూడా వర్తిస్తుంది. ఎందుకంటే నేటి కాలంలో ఆకాశంలో సగం.. అన్నిట్లోనూ సగం అని మహిళలు గట్టి నినాదంతో ముందుకు వెళు_న్నారు. కెరియర్లో స్థిరపడిన తర్వాత అన్నీ అనుకుంటున్నారు. కానీ అప్పటికే సగం వయసు దాటిపోతుంది. ఇక అప్పుడు పెళ్లి చేసుకోవాలనే కోరిక కూడా చాలామందిలో చచ్చిపోతోంది. ఫలితంగా వారు షుగర్ మమ్మీలుగా మారిపోతున్నారు. దేహం పోరు పెట్టినప్పుడు.. తప్పదు కాబట్టి వారు అదేదారిలో వెళ్తున్నారు. ఇది నైతికమా? అనైతికమా? అనే ప్రశ్నలకు ఆస్కారం లేని వ్యవహారం.దాహం వేస్తే నీళ్లు తాగుతాం.

ఆకలి వేస్తే ఆహారం తింటాం. నిద్ర వస్తే పడుకుంటాం. దేహంలో సెగలు రగిలితే.. వాటిని తగ్గించుకునే ప్రయత్నం చేస్తాం. ఇందులో నీతికి.. ఇతర సిద్ధాంతాలకు తావులేదు.షుగర్ డాడి అనేది వెస్ట్రన్ కల్చర్.

షుగర్ మమ్మి కూడా అదే బాపతు. కాకపోతే ఈ కల్చర్ మన హైదరాబాద్ నగరంలో విస్తృతంగా ఇప్పుడు కనిపిస్తోంది. వీటికోసం కొన్ని సంస్థలు కూడా పనిచేస్తున్నాయి. కాకపోతే అవి బయటపడవు. షుగర్ డాడిల కంటే షుగర్ మమ్మిలే భారీగా ఖర్చు పెడతారట. ఇదేదో మేం చెబుతున్న మాట కాదు..

ఈ వ్యవహారం సాగిస్తున్న కొన్ని సంస్థలు చెబుతున్న నగ్న సత్యాలు. ఇంకా లోతుగా ఈ సబ్జెక్టు గురించి చెప్పొచ్చు. కాకపోతే అదంతా సెన్సార్ లో ఉంటుంది.

# కర్ణాటక రాజకీయాల్లో

# తమన్నా , పూజా హెగ్డే. మధ్య పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 12, సినీ రంగం లో తమన్నా, పూజ హెగ్డే లకు ఉన్న క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రతీ ఏటా ఎంతో మంది యంగ్ హీరోయిన్లు ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టొచ్చు, కానీ వీళ్లిద్దరి క్రేజ్ మాత్రం ఇసుమంత కూడా తగ్గలేదు. హిట్, ఫ్లాప్ లతో సంబంధం లేకుండా, వరుసగా సినిమాలు చేస్తూ దూసుకెళ్తున్నారు ఈ ఇద్దరు హీరోయిన్స్. అయితే వీళ్లకు ఏ మాత్రం సంబంధం లేని రాజకీయాలు, ఇప్పుడు వీళ్లిద్దరు చుట్టూ తిరుగుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యం లో ఉండే మైసూర్ శాండిల్ సోప్ కి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించేందుకు తమన్నా ని ఎంపిక చేశారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా మైసూర్ శాండిల్ సోప్స్ కి ఉన్న క్రేజ్ మామూలుది కాదు. ఈమధ్య కొత్త ప్రొడక్ట్స్ కారణంగా ఈ బ్రాండ్ కి కాస్త క్రేజ్ తగ్గింది.అందుకే ప్రభుత్వం ఈ సోప్ ను రీ బ్రాండింగ్ చేస్తూ, నేడు లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. అయితే ఈ బ్రాండ్ కి తమన్నా ని ఎంపిక చేయడం పై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎంతో మంది హీరోయిన్లు ఉన్నారు, వాళ్ళని బ్రాండ్ అంబాసిడర్ గా ఎంచుకోవచ్చు కదా, ఎందుకు తమన్నా ని ప్రత్యేకించి తీసుకున్నారు. కర్ణాటక లో పుట్టిన పెరిగిన పూజా హెగ్డే ని ఎందుకు ఎంచుకోలేదు?, ఆమెతో పాటు రష్మిక మందాన,రుక్మిణి వాసంత్, శ్రీనిధి శెట్టి వంటి పాన్ ఇండియన్ స్టార్ హీరోయిన్లందరూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారే. క్రేజ్, ఫాలోయింగ్, ఫేమ్ విషయంలో వీళ్ళు తమన్నా కి ఏ మాత్రం తీసిపోరు. అయినప్పటికీ వీళ్ళలో ఎవరో ఒకరిని ప్రభుత్వం ఎందుకు ఎంచుకోలేదు అంటూ నిలదీస్తున్నారు ప్రతి పక్ష పార్టీ కి చెందిన నేతలు.బీజేపీ పార్టీ నాయకులూ కూడా ఈ విషయం లో ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో తప్పుబడుతున్నారు. స్థానిక తారలను విస్మరించడం స్థానిక కాంగ్రెస్ నేత కన్నడ వ్యతిరేక మనస్తత్వానికి నిదర్శమని అంటున్నారు. అలా తమన్నా, పూజా హెగ్డే , రష్మిక వంటి హీరోయిన్ల పేర్లు రాజకీయాలకు ఏ మాత్రం సంబంధం లేకపోయినా అక్కడి నేతలు తీస్తున్నారు. అయితే కర్ణాటక ప్రభుత్వం మాత్రం ఈ విమర్శలను లెక్క చేయడం లేదు, వాళ్లకు చేయాలనుకున్న పనులు చేస్తూ ముందుకెళ్తున్నారు. ఈ నిర్ణయం పూర్తిగా వ్యాపార కోణం లో తీసుకున్నదే, ఇందులో భావోద్వేగాలకు చోటు లేదు, ప్రతిపక్షాలు ఈ అంశాన్ని అడ్డు పెట్టుకొని రాజకీయాలు చేయాలనీ అనుకోవడం వాళ్ళ దిగజారుడు తనానికి నిదర్శనం అంటూ మండిపడుతున్నారు కాంగ్రెస్ నేతలు.

# అమెరికా లో రోడ్డు ప్రమాదంలో కర్నూలు యువతి మృతి

## రూ 262 కోట్ల భారీ పరిహారం ప్రకటించిన అధికారులు



కర్నూలు అమెరికాలో పోలీస్ అధికారి నిర్లక్ష్యంతో మరణించిన కర్నూలు అమ్మాయి కుటుంబానికి రూ.262 కోట్ల భారీ పరిహారం ప్రకటించారు. 2023 జనవరిలో సియాటెల్లో రోడ్డు దాటుతున్న జాహ్నవి(23) అనే యువతిని పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొట్టింది. తరువాత "ఆమె చనిపోయింది, ఆమె చాలా మాములు మనిషి, 11 వేల డాలర్లు ఇస్తే సరిపోతుందని పోలీసు అధికారులన్నారు.

పోలీస్ అధికారి నిర్లక్ష్యంతో మరణించిన జాహ్నవి కుటుంబానికి రూ.262 కోట్ల భారీ పరిహారాన్ని ఇవ్వనున్నట్లు సియాటెల్ నగర యంత్రాంగం ప్రకటించింది.

# అన్నీ సినిమాలు కలిపి స్వయంభూ...

హైదరాబాద్, ఫిబ్రవరి 12, తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కానీ రీతిలో వరుస సినిమాలను చేస్తూ ముందుకు దూసుకెళ్తున్న వాళ్ళలో మన స్టార్ హీరోలు ముందు వరుసలో ఉన్నారు.ఇక ఇలాంటి క్రమంలోనే కొంతమంది యంగ్ హీరోలు సైతం స్టార్ హీరోల బాటపడుతున్నారు. పాన్ ఇండియా మార్కెట్ ను కొల్లగొట్టడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతుండటం విశేషం. 'కార్తికేయ 2' సినిమాతో పాన్ ఇండియా మార్కెట్ ని కొల్లగొట్టిన నిఖిల్ సిద్దార్థ్ ప్రస్తుతం 'స్వయంభు' అనే సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సంవత్సరం సమ్మర్ లో ఈ మూవీని రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.ఇప్పటివరకు నిఖిల్ సిద్దార్థ్ సాధించిన విజయాలు ఒకెత్తయితే ఇప్పుడు సాధించబోయే విజయాలు మరొక ఎత్తుగా మారబోతున్నాయి. అయితే ఈ సినిమా నుంచి ఈరోజు టీజర్ రిలీజ్ అయింది. టీజర్ ని కనుక మనం అబ్జర్వ్ చేసినట్లయితే తెలుగు సినిమాలన్నింటిని కలిపి ఈ సినిమాను తీశారు అనే డౌట్ మనకు కలుగుతుంది.ఇక ఈ విషయం మీద మేకర్స్ ఎలాంటి స్పందనను తెలియజేయనప్పటికి విమర్శకులు మాత్రం ఈ సినిమా మీద భారీ విమర్శలైతే చేస్తున్నారు?ఇక ఎందుకని అలాంటి ఇతర సినిమాల రిఫరెన్స్ లు తీసుకున్నారనేది ఎవరికి అర్థం కావడం లేదు. మగధీర, బాహుబలి లాంటి భారీ రేంజే సినిమాల ఇన్స్పిరేషన్ తో ఈ సినిమా తెరకెక్కుతుంది.మరి ఆ సినిమాల మాదిరిగానే ఈ సినిమా కూడా సూపర్ సక్సెస్ ని సాధిస్తుందా? లేదా అనేది తెలియాల్సి ఉంది.ఇక గత సంవత్సరం తేజ సజ్జా హీరోగా వచ్చిన 'మిరాయి' సినిమాలోని కొన్ని సన్నివేశాలు సైతం ఈ సినిమాలో కనిపిస్తున్నాయి. ఇక ఏది ఏమైనా కూడా ఈ సినిమాను పురాణాలతో లింకు చేసి మరీ తెరకెక్కిస్తున్నారు? ఈ సినిమా ఎలాంటి సక్సెస్ ను సాధిస్తుంది. నిఖిల్ ను పాన్ ఇండియా స్టార్ హీరోగా నిలబెడుతుందా? లేదా అనేది తెలియాలంటే మాత్రం మరి కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే.

# ముందుకు సాగని ఉస్తాద్ భగత్ సింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 12, మరో 40 రోజుల్లో పవర్ స్టార్ సినిమా 'ఉస్తాద్ భగత్ సింగ్ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. పవర్ స్టార్ సినిమా అంటే ఆ హడావిడి ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అభిమానులు ఆయన సినిమా విడుదలని ఒక పండుగ లాగా జరుపుకుంటారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రాన్ని కూడా ఆ రేంజ్ సెలబ్రేట్ చేసుకోవడానికి అభిమానులు సిద్దంగానే ఉన్నారు. కానీ మేకర్స్ మాత్రం నత్త నడకన ప్రొమోషన్స్ చేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన రెండు గ్లింప్స్ వీడియోలు విడుదలై దాదాపుగా రెండేళ్లు కావొస్తుంది. ఇక ఆ తర్వాత డిసెంబర్ నెలలో ఈ చిత్రం నుండి 'దేఖ్లేంగే సాలా' అనే పాటని విడుదల చేశారు మేకర్స్. ఈ పాటలో పవన్ కళ్యాణ్ వేసిన స్టెప్పులకు ఫ్యాన్స్, ఆడియన్స్ నుండి సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చింది. కానీ ట్యూన్ మాత్రం చాలా యావరేజ్ రేంజ్ లో ఇచ్చాడు మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్.ఈ పాట సినిమా పై అంచనాలు పెంచలేదు, అలా అని అంచనాలు తగ్గించలేదు. ఇలాంటి కంటెంట్ వల్ల సినిమాకి ఒరిగేది ఏమి లేదు. ఒక బ్లాస్టింగ్ కంటెంట్ రావాలి, అప్పుడే హైప్ వస్తుంది అని విశ్లేషకులు అంటున్నారు. ఈ చిత్రం నుండి రెండవ పాట కోసం ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. శివరాత్రికి వస్తుందని అనుకున్నారు కానీ, అప్పటికి కేవలం ఈ పాటకు సంబంధించిన పోస్టర్ ని మాత్రమే విడుదల చేస్తారట. మేకర్స్ ప్రొమోషన్ కంటెంట్ ని వదిలే విషయంలో ఇంత అలసత్వం చూపిస్తున్నారు. ఇది పక్కన పెడితే కనీసం బిజినెస్ ని కూడా మొదలు పెట్టడం లేదు. రెండు నెలల తర్వాత విడుదల అవ్వబొయె రామ్ చరణ్ 'పెద్ది' మూవీ బిజినెస్ కూడా మొదలు పెట్టేసారు, కానీ మేకర్స్ 'ఉస్తాద్ భగత్ సింగ్' బిజినెస్ ని మాత్రం మొదలు పెట్టలేదు.ఎందుకంటే ఒక్కో ప్రాంతానికి నిర్మాతలు డిమాండ్ చేస్తున్న రేట్స్ తారాస్థాయిలో ఉన్నాయి. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం కేవలం ఒక రొటీన్ కమర్షియల్ సినిమా మాత్రమే. ఇలాంటి సినిమాలకు పాన్ ఇండియా రేంజ్ బిజినెస్ చేయాలంటే ఎలా చెప్పండి?, 43 రోజుల్లో సినిమా రిలీజ్ పెట్టుకొని, ఇప్పటి వరకు ఓవర్సీస్ డీల్ క్లోజ్ చేయలేదు. సాధారణంగా ఈమధ్య కాలం లో ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ నెల రోజుల ముందే మొదలు అవుతున్నాయి. కానీ ఈ చిత్రానికి నెల రోజుల ముందు ఇంకా బిజినెస్ డీల్ క్లోజ్ అవ్వలేదు. ఎవరు విడుదల చేయబోతున్నారు అనే విషయం ఎవరికీ తెలియదు. అలా ఉంది పరిస్థితి. త్వరగా బిజినెస్ ని మొదలు పెట్టి, మిగిలిన ఫార్మాలిటీస్ ని పూర్తి చేస్తే కానీ ఈ చిత్రం పై ఒక అంచనాకు రాలేము అంటూ చెప్తున్నారు విశ్లేషకులు.

# పంట కాలువలోకి దూసుకుపోయిన కారు

## ఇద్దరికి గాయాలు

విజయవాడకైకలూరు మండలం పల్లెవాడ పంట కాలువలోకి కారు దూసుకు పోయింది. ఘటనలో ఇద్దరికీ గాయాలు అయ్యాయి. వారిని స్థానికులు బయటికి తీసారు. 108 సహాయంతో కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పశ్చిమ గోదావరి జిల్లా వెంప గ్రామానికి చెందిన తండ్రి కూతురు ఇద్దరూ వైద్య పరీక్షలు నిమిత్తం ఏలూరు హాస్పిటలకి వెళుతుండగా ఘటన చోటు చేసుకుంది.

# సూట్‌కేస్‌లో యువతి మృతదేహం



పంజాబ్‌లోని బతిండా జిల్లాలో బుధవారం బెహ్మన్ దివానా గ్రామం సమీపంలో జాతీయ రహదారి పక్కన ఎర్రటి సూట్‌కేస్‌లో సగం కాలిన యువతి మృతదేహం లభ్యమైంది. పొలాల్లో పనిచేస్తున్న వ్యక్తులు సూట్‌కేస్‌ను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ఫోరెన్సిక్ బృందం, డాగ్ స్క్వాడ్‌తో కలిసి దర్యాప్తు ప్రారంభించారు. యువతి శరీరంపై గాయాల గుర్తులు ఉన్నాయని, ఆమె వయస్సు సుమారు 20 ఏళ్లు ఉండవచ్చని అంచనా వేశారు.

# రాసులపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



జైపూర్ రాసుల్ పల్లి నుండి మంచిర్యాల వెళ్లే దారిలో బైక్ పై వెళుతున్న ముగ్గురు వ్యక్తులు ప్రమాదానికి గురి కావడం జరిగింది. అందులో ఒకరు మరణించగా ఇద్దరు తీవ్ర గాయాలతో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

## సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం




రంగారెడ్డి రాజేంద్ర నగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్ కార్పొరేషన్లో కలపడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ నాయకులు నిరసనలకు దిగారు. ప్రజాభిప్రాయం సేకరించకుండా జీహెచ్ఎంసీలో శివారు ప్రాంతాలను విలీనం ఎలా చేస్తారు అంటూ బీఆర్ఎస్ శ్రేణుల నిరసన. కాంగ్రెస్ ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసారు బీఆర్ఎస్ నాయకులు. తక్షణమే ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ప్రజాభిప్రాయం సేకరించాలని డిమాండ్ చేసారు.

# జగ్గారెడ్డిపై కేసు నమోదు చేయాలి

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్

సంగారెడ్డి జగ్గారెడ్డి ప్రజాస్వామ్యానికి అవమానించి ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయడం తన జన్మహక్కు అన్నట్లుగా వ్యవహరించారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగ్గారెడ్డిని అదుపులో పెట్టడంలో అధికార వ్యవస్థ పూర్తిగా విఫలమైందన్నారు. సంగారెడ్డిలో పోలింగ్ సందర్భంగా పోలీసులు, ఎన్నికల సిబ్బంది, ఓటు వేయడానికి వచ్చిన సాధారణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన జగ్గారెడ్డి ప్రవర్తన అత్యంత బాధాకరమని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందిపై దాడికి దిగేలా ప్రవర్తించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు వెంటనే జగ్గారెడ్డి పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు

# స్ట్రాంగ్ రూమ్ బయట ఉంటాం సార్...

## అధికారులతో బరిలో నిలిచిన అభ్యర్థులు

ఇల్లందు భద్రాద్రి కొత్తూడెం జిల్లా ఇల్లందు మున్సిపల్ పోలింగ్ కేంద్రాల బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ కి చేరాయి. కాగా గత సంవత్సరం బ్యాలెట్ బాక్స్ ల వివాదం చెలరేగిన నేపథ్యంలో.. తమకు స్ట్రాంగ్ రూమ్ సిసి కెమెరాల విజువల్స్ చూసే అవకాశం కల్పించాలంటూ అధికారులను కోరగా వాటికి సంబంధించిన యాక్సెస్ తమకు లేవంటూ అధికారులు తెలిపారు. అనంతరం డిఎస్పి వెంకన్న బాబును కొందరు పోటీ చేసిన అభ్యర్థులు కలిసి స్ట్రాంగ్ రూమ్ బయట ఉండే అవకాశం ఇవ్వాలంటూ కోరారు. ఎవరు లోపలికి వెళ్ళవద్దని లోపల తమ భద్రత సిబ్బంది ఉంటారని బయట ఐదుగురు అభ్యర్థులకు అవకాశం ఇచ్చారని పోటీ చేసిన అభ్యర్థులు తెలిపారు.

# మూసీ భూసేకరణ ప్రక్రియ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 12,మూసీ నదిని ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా కీలక ప్రాజెక్టు చేపడుతున్న తెలంగాణ సర్కార్.. దానికి సంబంధించి కీలక చర్యలు చేపట్టింది. ఈ ప్రాజెక్టులో అతి ముఖ్యమైన భూసేకరణ ప్రక్రియనుప్రారంభించింది. 50 ఎకరాల భూమిని సేకరించేందుకు చర్యలు చేపట్టింది. భూ సేకరణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసిన సర్కార్.. అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని పేర్కొంది. మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపింది.మూసీ సుందరీకరణ కోసం కంకణం కట్టుకున్న రేవంత్ రెడ్డి సర్కార్.. ఆ దిశగా కీలక ముందడుగు వేసింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సంబంధించి కీలక అప్‌డేట్‌ను అధికారులు వెల్లడించారు. మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియను మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలోనే మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు భూసేకరణ కోసం.. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఆర్‌డీసీఎల్) కీలక ప్రకటన చేసింది. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న వారు ఏవైనా అభ్యంతరాలు ఉంటే.. నిర్ణీత గడువులో తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.ఫేజ్ ౦1 కింద.. హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు మొత్తం 9.2 కిలోమీటర్ల మేర భూ సేకరణ చేయనున్నారు. ఫేజ్ ౦2 లో భాగంగా ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు ఉన్న 11.8 కిలోమీటర్ల భూమిని సేకరించనున్నారు. హైదరాబాద్ జిల్లా గోల్కొండ మండలం.. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో ఉన్న భూముల సేకరణ కోసం తాజాగా ఎంఆర్‌డీసీఎల్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగానే సుమారు 50 ఎకరాలకు పైగా భూమిని సేకరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.మార్కెట్ విలువ ఆధారంగా భూమిని ఇచ్చే యజమానులకు పరిహారం ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇందులో భాగంగానే వారి భూమి పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. ఇక అభ్యంతరాల కోసం గడువు ప్రకటించిన ప్రభుత్వం.. ఆలోగా ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే ఆయా భూముల సర్వే నంబర్లు.. గ్రామాల వారీగా పూర్తి లిస్ట్‌ను విడుదల చేసింది.భూ సేకరణ చట్టం-2013 నిబంధనల ప్రకారం ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను చేపట్టనుంది. మొత్తం 4 జిల్లాల పరిధిలో భూసేకరణ చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల పరిధిలో మూసీ డెవలప్‌మెంట్ పనులు చేపట్టనున్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పరిధిలో.. 14 మండలాల్లోని మొత్తం 46 గ్రామాల్లో పలు దశల వారీగా మూసీ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు

# ఎస్టీ గురుకుల విద్యార్థుల నిరసన

నారాయణఖేడ్ నాసిరకం భోజనం పెడుతున్నారని గురుకుల విద్యార్థులు అన్నం గిన్నెలను రోడ్డు మీద కొట్టి నిరసన తెలిపారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులోని ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో నాసిరకం భోజనం పెడుతున్నారని రోడ్డుపై విద్యార్థులు ధర్నా చేసారు. అన్నం గిన్నెలలో ఉన్న భోజనాన్ని రోడ్డుపై పారేసి, గిరిజన ఆశ్రమ పాఠశాల సిబ్బందికి వ్యతిరేకంగా విద్యార్థులు నిరసనకు దిగారు.

# స్త్రీల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయురాలు

## సరోజిని నాయుడు

### -నేడు సరోజిని నాయుడు జయంతి

### -మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



జాతీయ మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి 13, దేశ వ్యాప్తంగా నిర్వహిస్తారు. స్త్రీల అభ్యున్నతికి కృషిచేసిన సరోజిని నాయుడు జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధురాలు, భారతదేశ తొలి మహిళా గవర్నర్ సరోజినినాయుడు ఫిబ్రవరి 13, 1879న హైదరాబాద్ లో జన్మించారు. ఈ సంవత్సరం సరోజినినాయుడు 147వ జయంతి. హైదరాబాద్ లోని బెంగాలీ బ్రాహ్మణ కుంటుంబంలో ఫిబ్రవరి 13, 1897న ఆమె జన్మించారు. తల్లిదండ్రులు అఘోరనాథ చటోపాధ్యాయ, వరద సుందరీ దేవి. శాస్త్రవేత్త,తత్వవేత్త అయిన అఘోరనాథ చటోపాధ్యాయ హైదరాబాద్‌లో నిజాం కాలేజీ ని స్థాపించి, ప్రిన్సిపాల్‌గా చాలా కాలం పనిచేశారు. తల్లి వరద సుందరీ దేవి కవయిత్రి. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహిళల కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేసిన వారిలో సరోజినీనాయుడు ప్రముఖు రాలు. కవిత్వంతో మాధుర్యన్ని కురిపించి నైటింగేల్ ఆఫ్ ఇండియా (భారత కోకిల) గా ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచారు.ఆమె భారత జాతీయవాద ఉద్యమంలో భాగమైంది. మహాత్మా గాంధీ ఆయన స్వరాజ్య భావనకు అనుచరురాలిగా మారింది. 1930 ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ మరియు మదన్ మోహన్ మాలవ్య వంటి ఇతర కాంగ్రెస్ నాయకులతో పాటు ఆమెను అరెస్టు చేశారు. శాసనోల్లంఘన ఉద్యమం మరియు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రధాన వ్యక్తులలో సరోజిని ఒకరు. ఆ సమయంలో బ్రిటిష్ అధికారులచే ఆమె పదే పదే అరెస్టులను ఎదుర్కొంది మరియు 21 నెలలకు పైగా (1 సంవత్సరం 9 నెలలు) జైలులో గడిపింది. ఆమె 1925లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు మరియు తరువాత 1947లో యునైటెడ్ ప్రావిన్సెస్ గవర్నర్ అయ్యారు, భారతదేశంలో గవర్నర్ పదవిని నిర్వహించిన మొదటి మహిళగా నిలిచారు.ఆమె అనిబెసెంట్ తర్వాత జాతీయ కాంగ్రెస్ పార్టీకి రెండవ మహిళా అధ్యక్షురాలిగా 1925లో ఎన్నికయ్యారు. ఆమె 1928లో దేశంలో ప్లేగ్ వ్యాధి ప్రబలిన కాలంలో చేసిన పనులకు గుర్తింపుగా బ్రిటిష్ ప్రభుత్వం ఖైసేర్ ఏ హింద్ బిరుదును అందించింది.ఆమె 1947 నుండి 1949 వరకు ఆగ్రా మరియు ఔద్ సమైక్య ప్రావిన్సుకు తొలి గవర్నరుగా నియమించబడి, దేశంలో తొలి మహిళాగవర్నర్ గా చరిత్రకెక్కారు.తనే దేశం, దేశమే తనుగా భావించి దేశ సేవ చేసిన అభేద భావాల మూర్తి రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, సాహిత్య రంగాలలో రకరకాలుగా సేవలు చేసి మానవ సేవ చేయదలుచుకున్న వారికి మార్గాలనేకం అని నిరూపించిన మహితాన్వితురాలు. జీవితమంతా మానవ సేవకు, దేశసేవకూ అంకితము చేసి తన డబ్బై వ యేట 1949 మార్చి 2 వ తేదీన లక్నోలో ప్రశాంతంగా కన్ను మూసింది.సరోజిని నాయుడు కొన్నిరచనలు: ?గోల్డెన్ త్రెషోల్డ్ అనే మొదటి కావ్య సంకలనాన్ని ఆమె 1905లో ప్రచురించారు.?ది బర్డ్ ఆఫ్ టైం: సాంగ్స్ ఆఫ్ లైఫ్ డెత్ అండ్ ది స్ప్రింగ్,?ది ఇండియన్ వీవర్స్,?ది బాంగిల్ సెల్లెర్స్..అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు.

# కొత్త సీఎస్ జయేష్ రంజన్..?

హైదరాబాద్, ఫిబ్రవరి 12, తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మార్చి 31న పదవీ విరమణ చేయనున్నారు. వాస్తవానికి ఆయన 2025 ఆగస్టు 30న పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం ఆయన పదవీ కాలాన్ని మరో ఏడు నెలల పాటు అంటే ఈ ఏడాది మార్చి 31 వరకూ పొడిగించారు.

అందుకే మరోసారి ఆయనకు పొడిగింపు వచ్చే అవకాశం లేదని భావిస్తున్నారు. ఆయన పదవీ విరమణ దగ్గర పడుతుండటంతోనే, ఇప్పుడు కొత్త సీఎస్ ఎంపికపై చర్చ మొదలైంది. నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రేసులో సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

ప్రస్తుత పరిణామాలను గమనిస్తుంటే, 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ఈ అత్యున్నత పదవికి ప్రధాన పోటీదారుగా ఉన్నట్లు సచివాలయ వర్గాల సమాచారం. రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంపై పూర్తి పట్టు ఉండటంతో పాటు, గత దశాబ్ద కాలంగా కీలక శాఖల్లో ఆయన అందించిన సేవలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ దిశగా మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం జయేష్ రంజన్ మెట్రోపాలిటన్ ప్రాంతం, పట్టణాభివృద్ధి శాఖకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హెచ్ఎండీఏ పరిధిలోని పట్టణ పాలనతో పాటు.. యువజన పురోగతి, పర్యాటక, సాంస్కృతిక శాఖ, క్రీడల శాఖ , పురావస్తు శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, దేశవ్యాప్తంగా యువ సివిల్ సర్వెంట్లకు మార్గనిర్దేశం చేసే నేషనల్ పూల్ ఆఫ్ ట్రైనర్స్ ఇన్ లీడర్‌షిప్‌లో ఆయన సభ్యులుగా కొనసాగుతున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఐటీ, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖల సారథిగా జయేష్ రంజన్ చెరగని ముద్ర వేశారు. దాదాపు పదేళ్ల పాటు ఈ శాఖలను పర్యవేక్షించిన ఆయన, రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా భారత్‌లోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ అయిన 'టీ-హబ్' ఏర్పాటు, వినూత్నమైన ఐటీ , పారిశ్రామిక విధానాల రూపకల్పనలో ఆయన కృషి మరువలేనిది. విదేశీ పర్యటనల ద్వారా గ్లోబల్ ఇన్వెస్టర్లను తెలంగాణ వైపు ఆకర్షించడంలో ఆయన ప్రత్యేకత చూపిస్తారు. జయేష్ రంజన్ 1992 ఐఏఎస్ బ్యాచ్ ఆల్ ఇండియా టాపర్‌గా నిలిచారు. ఐఐఎం కలకత్తా , సింగపూర్‌లోని లీ క్వాన్ యూ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి విద్యనభ్యసించిన ఆయన, విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దిట్టగా పేరు పొందారు.

గత ఏడాది కాలంగా వివిధ పాలనాపరమైన మార్పుల్లో భాగంగా డిసెంబర్ 2025లో ఆయన పరిశ్రమల శాఖ నుంచి పట్టణాభివృద్ధి శాఖకు బదిలీ అయ్యారు.రాష్ట్ర బ్యూరోక్రసీలో అగ్రస్థానంలో మార్పులు జరగనున్న తరుణంలో, జయేష్ రంజన్ అనుభవం , ప్రభుత్వ ప్రాధాన్యతలపై ఆయనకున్న అవగాహన సీఎస్ పదవికి ఆయనను ముందు వరుసలో నిలబెడుతున్నాయి. అధికార వర్గాల్లో ఉన్న క్లీన్ ఇమేజ్, పాలనాపరమైన కొనసాగింపు దక్కుతుందన్న నమ్మకం అధికార వర్గాల్లో ఉంది. ప్రభుత్వం త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. జయేష్ రంజన్ కంటే సీనియర్లు శశాంక్ గోయల్ , అరవింద్ కుమార్ ఉన్నారు.

అరవింద్ కుమార్ పై ఫార్ములా ఈ రేసు కేసు ఉంది. దాంతో ఆయన పేరు పరిశీలనలోకి తీసుకునే అవకాశం లేదు. మరో సీనియర్ అధికారి వికాస్ రాజ్ కూడా రేసులో ఉన్నారు. అయితే ప్రభుత్వ పెద్దలకు అన్నీ తానై వ్యవహరించే జయేష్ రంజన్ కే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లుగా భావిస్తున్నారు

# రెండవ రోజు సమావేశమయిన ఏపీ బడ్జెట్ సెషన్

అమరావతి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు రెండో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. పుట్టపర్తిలో ఐఐఐటీ ఏర్పాటుపై ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ప్రశ్న లేవనెత్తారు. ఒంగోలు ఐఐఐటీ తాత్కాలిక క్యాంపస్ వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇడుపులపాయ, ఒంగోలు మధ్య విద్యార్థులు తిరగాల్సి వస్తోందని, ఇది తీవ్ర ఇబ్బందికరంగా ఉందని ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే సింధూర రెడ్డి ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. పుట్టపర్తిలో ఐఐఐటీ ఏర్పాటు ప్రతిపాదన లేదని మంత్రి స్పష్టం చేశారు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో అక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సభలో ప్రస్తావించారు. సరైన అనుమతులు లేకుండానే కొందరు కాలేజీలు పెడుతున్నారని ఎమ్మెల్యే బత్తుల ఆరోపించారు. దీనిపై మంత్రి లోకేశ్ సమాధామిస్తూ.. అక్రమాలపై వివరాలు తెలియజేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏ ఏ కాలేజీలకు అనుమతులు ఇచ్చారనే దానిపై తన దృష్టికి తీసుకురావాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. పుత్తూరు పురపాలక సంస్థ ఛైర్మన్పై తప్పుడు కుల ధృవీకరణ ఆరోపణలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. పుత్తూరు పురపాలక సంస్థ ఛైర్మన్ను ఇప్పటికే తొలగించినట్లు మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే భాను ప్రకాశ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో స్థానిక ఎన్నికలు ఎలా జరిగాయో అదరికీ తెలుసని.. తప్పుడు సర్టిఫికెట్లతో పదవులు పొందారని తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక వ్యవస్థలను కూడా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. రిజర్వ్ స్థానాలను కూడా గత ప్రభుత్వం కాజేసిందని ఆరోపిస్తూ.. దీనిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటారా అని ఎమ్మెల్యే భాను ప్రకాశ్ ప్రశ్నించారు.

దీనిపై మంత్రి నారాయణ సమాధానం ఇస్తూ.. జీవో 135లో అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినట్లు తెలిపారు. సభ్యులు అడిగినట్లు అదనపు చర్యలు ఏమి తీసుకోవచ్చో పరిశీలిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# సీసీ కళ్లతో ఇంటర్ పరీక్షలు28

హైదరాబాద్, ఫిబ్రవరి 12, తెలంగాణలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 17వ తేదీ వరకు జరగనున్న సంగతి తెలిసిందే. ఇక ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నాయి. సీసీ కెమెరాల నిఘాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఇంటర్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. మరోవైపు సీఎం రేవంత్? రెడ్డి ఆదేశాల మేరకు గత ఏడాది నుంచే కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించామన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్? కేంద్రాల్లో సీసీ కెమెరాలు పెట్టి సెంట్రలైజ్డ్? కంట్రోల్? రూమ్‌లో మోనిటర్? చేస్తుంటారు. సరిగ్గా ఇదే మాదిరి ఇంటర్ పరీక్షలను కూడా నిర్వహిస్తున్నామని కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు. అయితే ఎన్నికలు ఒక్క రోజు మాత్రమే ఈ విధానం ఉంటుంది. కానీ 2 వారాల పాటు జరిగే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు, మూడు వారాలు నిర్వహించే థియరీ పరీక్షలు అన్ని రోజుల్లో సెంట్రలైజ్డ్? కంట్రోల్? రూమ్‌లో మోనిటర్? ఉంటుందని వివరించారు.గతేడాది కొన్ని ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో సీసీ కెమెరాలను ఇన్‌స్టాల్ చేయలేదని, ఈసారి అకడమిక్? క్యాలెండర్ మొదలైనప్పటి నుంచి సర్క్యులర్? జారీ చేసిటన్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల మేనేజ్?మెంట్?లు దీనిలో భాగస్వామ్యమయ్యాయని అన్నారు. కాలేజీల్లోని ఈ కెమెరాలను కంట్రోల్? రూమ్ సర్వర్‌తో అనుసంధానం చేసుకున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల్లో 1440 సీసీ కెమెరాలు ఉన్నట్లు తెలిపారు. బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్‌తో పాటు ప్రశ్న పత్రం ఓపెన్ చేసే గదుల్లో, మార్కులు వేసే ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మానిటరింగ్‌కు కమాండ్? కంట్రోల్లో 100 మంది స్టాఫ్? ఉన్నారని ఆయన తెలిపారు. మొత్తం 36 స్క్రీన్లు అందుబాటులో ఉండగా.. ఒక్కో స్క్రీన్‌కు ముగ్గురు స్టాఫ్‌లను కేటాయించామని అన్నారు.ప్రశ్న పత్రం ఓపెన్ చేసినప్పటి నుంచి పరీక్ష పూర్తయ్యే వరకు వీరు నిరాటంకంగా మానిటరింగ్ చేస్తారని బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. ఈ ప్రక్రియలో ఏ సెంటర్లలో అయినా స్లిప్స్ వచ్చినట్లు గుర్తించినా, కాపీ కొడుతున్నట్లు మోనిటరింగ్‌లో తేలితే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. వీరితో పాటు ప్రతి జిల్లాలో డీఈసీ (డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ)కి సంబంధించిన ఫ్లైయింగ్ స్క్వాడ్స్, సిటింగ్? స్క్వాడ్స్ పూర్తిగా అందుబాటులో ఉంటారు. వీరి విధులను కూడా సీసీకెమెరాల ద్వారా మోనిటరింగ్ ఉంటుంది. మోనిటరింగ్‌కి ముందు స్పెల్ ప్రక్రియ జరిగినట్లు తెలిపారు. ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు సుమారు 968 సెంటర్లలో ఈ పరీక్ష ప్రక్రియ జరిగింది. ఈ మానిటరింగ్ సమయంలో ఏదైనా పరీక్షా కేంద్రం తప్పుజరిగినట్లు అధికారులు గుర్తిస్తే అప్పటి కప్పుడు ఇన్?స్పెక్షన్? టీమ్‌ను పంపించి, వారి రిపోర్టు ఆధారంగా అక్కడి ఎగ్జామినర్‌ను రీకాల్? చేస్తున్నామన్నారు. ఏదైనా కంప్లైంట్స్ వస్తే మాల్ ప్రాక్టీస్? కమిటీ అందరినీ రిఫల్ చేస్తుందని, పైగా సీసీ కెమెరాల ఫుటేజీ ఒక నెల రోజులపాటు ఉంటుందని వివరించారు. పరీక్షలు రాస్తున్న
సమయంలో విద్యార్థులు కదిలిన ప్రతి సారీ ఓ గ్రీన్? లైట్ వెలుగుతుందని, దీంతో ఆ విద్యార్థిపై నిఘా పెట్టడం మరింత సులభతరం అవుతుందని తెలిపారు.

# సెంటిమెంట్ అస్త్రంగా మార్చుకున్న బీఆర్ఎస్

నిజామాబాద్, ఫిబ్రవరి 12, తెలంగాణలో జిల్లాల పునర్విభజనపై వేస్తామని ప్రకటించిన జుడీషియల్ కమిషన్ ప్రకటన అధికార పక్షానికి ఒక రకంగా సెల్ఫ్ గోల్‌గా మారింది. అశాస్త్రీయంగా ఏర్పడిన జిల్లాలను రేషనలైజేషన్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పుడే, విపక్షాలకు ఒక బలమైన రాజకీయ అస్త్రం దొరికింది. ముఖ్యంగా భూపాలపల్లి వంటి జిల్లాల రద్దుపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నా, ప్రభుత్వం చాలా కాలం పాటు మౌనం వహించడం వ్యూహాత్మక తప్పిదంగా మారింది. రద్దు ఉండదని ఇప్పుడు ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటిస్తున్నప్పటికీ, అప్పటికే జరగాల్సిన రాజకీయ నష్టం జరిగిందన్నది విశ్లేషకుల అభిప్రాయం.జిల్లాలను మార్పు చేసేందుకు కమిటీ వేస్తామని ప్రభుత్వం ప్రకటించిన వెంటనే, బీఆర్ఎస్ దీన్ని ఒక సెంటిమెంట్ అస్త్రంగా మలుచుకుంది. మేము తెచ్చిన జిల్లాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది అంటూ ప్రజల్లో భావోద్వేగాల రాజకీయం చేయడంలో గులాబీ దళం సఫలమైంది. భూపాలపల్లి వంటి సున్నితమైన ప్రాంతాల్లో ఈ ప్రచారం క్షేత్రస్థాయిలో బలంగా చొచ్చుకుపోయింది. ప్రజల్లో సెంటిమెంట్ గూడుకట్టుకున్న తర్వాత ఇప్పుడు జిల్లాల రద్దు ఉండదు అని ప్రకటించడం, "నష్టం జరిగిన తర్వాత మేల్కొనడం లాంటిదేనని భావిస్తున్నారు. అసలు ఉనికిలో లేని సికింద్రాబాద్ జిల్లా గురించి కూడా ప్రచారం జరిగిందంటే, ప్రభుత్వం తన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎంతటి వైఫల్యాన్ని మూటగట్టుకుందో అర్థమవుతోందన్న నిరాశ కాంగ్రెస్ క్యాడర్‌లో కనిపిస్తోంది. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గతంలో జిల్లాల ఏర్పాటు అశాస్త్రీయంగా జరిగిందని, దానిపై అధ్యయనం అవసరమని పేర్కొన్నారు. ఈ అస్పష్టతే విపక్షాలకు వరంగా మారింది. ఏ జిల్లాను రద్దు చేస్తారో లేదా వేటిని విలీనం చేస్తారో స్పష్టత ఇవ్వకపోవడం వల్ల సామాన్య ప్రజల్లో అనుమానాలు తలెత్తాయి. ఇప్పుడు రద్దు చేయబోమని చెబుతున్నా, భవిష్యత్తులో అడ్మినిస్ట్రేటివ్ రేషనలైజేషన్ పేరుతో మార్పులు చేస్తారేమో అన్న భయం ప్రజల్లో పూర్తిగా తొలగిపోలేదు. ప్రభుత్వ వైఖరిలో ఉన్న ఈ సందిగ్ధత భవిష్యత్తులో పాలనాపరమైన ఇబ్బందులకు దారితీసే అవకాశం ఉందిఏదైనా ఒక సున్నితమైన అంశంపై సోషల్ మీడియాలో, క్షేత్రస్థాయిలో తప్పుబట్టే ప్రచారం జరుగుతున్నప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించకపోవడం అతిపెద్ద లోపం. సమస్య జటిలమై, ప్రజల సెంటిమెంట్‌తో ముడిపడినప్పుడు ఇచ్చే వివరణలు అపరాధ రుసుము చెల్లించినట్టుగా ఉంటాయి తప్ప, పూర్తిస్థాయి భరోసాను ఇవ్వలేవు. మున్సిపల్ ఎన్నికల వేళ ఈ జిల్లాల అంశం ప్రతికూల ప్రభావం చూపుతుందన్న భయంతోనే ప్రభుత్వం ఇప్పుడు నాలిక కరుచుకుని వెనక్కి తగ్గుతోందనే సంకేతాలు వెళ్తున్నాయి. బీఆర్ఎస్ చేసిన సెంటిమెంట్ రాజకీయం ఎంత మేర ప్రజల్లో ప్రభావం చూపుతుందన్నదానిపై మున్సిపల్ ఫలితాల్లో మార్పులు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

# దేవుళ్ల దగ్గర 550 కిలోల బంగారం

హైదరాబాద్, ఫిబ్రవరి 12 బంగారం ధర పరుగులు పెడుతోంది. సామాన్యులకు అందనంత దూరం వెళ్లిపోయింది. గత ఏడాది క్రితం వరకు తులం రూ. లక్షకు దిగువగా ఉన్న బంగారం ప్రస్తుతం లక్షన్నరకు పైగానే ఉంది. ఈ విషయం అటుంచితే కొందరు భక్తులు తమ ఇష్టదైవాలకు బంగారం సమర్పిస్తుంటారు. బంగారం కొనుగోలు చేసి ఉంగరాలు, కిరీటాలు, కంఠాభరణాలు, ఇతర ఆభరణాలు వంటివి చేయించి దేవుళ్లకు సమర్పిస్తుంటారు. మరికొందరు బంగారు బిస్కెట్లు, నాణేలు, బంగారం ముక్కలను హుండీలో వేస్తుంటారు ఇంకొందరు తమ కుటుంబ వారసత్వంగా వచ్చిన ఆభరణాలనే నేరుగా దేవుడికి అర్పిస్తున్నారు. ఇలా బంగారంతో పాటు వెండి వస్తువులను కూడా దేవుళ్లకు కానుకగా ఇస్తుంటారు.అయితే తెలంగాణలోని ప్రధాన దేవాలయాల వద్ద ఉన్న బంగారం నిల్వలు ఎంతో తెలుసా..? ప్రధాన ఆలయాలైన యాదగిరిగుట్ట లక్ష్మీ నర్సింహ్మ స్వామి, భద్రాద్రి రామయ్య వద్ద ఎంత బంగారం ఉండి ఉంటుందో ఆలోచించారా..? ఆ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. తెలంగాణ వ్యాప్తం గా అన్ని ప్రధాన ఆలయాల్లో కలిపి మె?త్తం 550 కిలోల బంగారం, 29,582 కిలోల వెండి ఉన్నట్లు తాజాగా దేవాదాయశాఖ గుర్తించింది. ప్రస్తుతం బంగారం కిలో ధర దాదాపుగా రూ.1.50 కోట్లు ఉంది. ఈ లెక్కన 550 కిలోల బంగారం విలువ రూ.800 కోట్లపైగానే ఉంటుందని దేవాదాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఇక 29,582 కిలోల వెండి విలువ కూడా సుమారు రూ.843 కోట్లుగా ఉందని అంటున్నారు. ఈ రెండూ కలిపితే రాష్ట్రంలోని దేవాలయాల మొత్తం బంగారం, వెండి సంపద విలువ దాదాపు రూ.1,650 కోట్లకు చేరుతుందని చెబుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మొత్తం 112 కిలోల బంగారం ఉంది. అందులో 65 కిలోలు విమాన గోపురానికి ఉపయోగించగా.. ఇంకా 37 కిలోల బంగారం నిల్వలున్నాయి. మరో 9.768 కిలోలు గోల్డ్ బాండ్ల రూపంలో బ్యాంకుల్లో ఉన్నాయి. 1,742 కిలోల వెండి ఆలయంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో 67.14 కిలోల బంగారం, 1,025.44 కిలోల వెండి ఉన్నాయి. ఇందులో 9 కిలోల బంగారాన్ని గోల్డ్ బాండ్ రూపంలో ఉంచినట్లు అధికారులు తెలిపారు. బాసర సరస్వతి క్షేత్రంలో అమ్మ వారికి 15 కేజీల బంగారం, 821 కేజీల వెండి ఉన్నాయి. ఇందులో 12.34 కేజీల బంగారాన్ని వివిధ బ్యాంకులో గోల్డ్ డిపాజిట్‌గా ఉంచినట్లు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు

# సత్తెనపల్లి కోర్టుకు అంబటి




సత్తెనపల్లి రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి మాజీ మంత్రి అంబటి రాంబాబును పోలీసులు గుంటూరుకు తరలించారు. పట్టాభిపురం ర్యాలీ కేసులో బెయిల్ వచ్చినప్పటికీ, మరో పాత కేసులో అంబటిపై పిటీ వారెంట్ జారీ అయిన విషయం తెలిసిందే. 2023లో సత్తెనపల్లి సంక్రాంతి సంబరాలపై జనసేన నాయకుడు పెట్టిన ప్రైవేట్ కేసులో విచారణ జరుగుతోంది. గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో అంబటిని సత్తెనపల్లి పోలీసులు హాజరు పరిచారు. అంబటి గత నెల 31 నుంచి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్లో ఉన్నారు

# మంచిర్యాల జిల్లాలో కొర్రమీను క్లస్టర్

అదిలాబాద్, ఫిబ్రవరి 12, తెలంగాణలో కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మంచిర్యాల జిల్లాలో ఈ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లోక్‌సభలో స్పష్టం చేశారు. దాంతో పాటుగా హైదరాబాద్ నగరంలో అతిపెద్ద హోల్‌సేల్ చేపల మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇవి అందుబాటులోకి వస్తే తక్కువ ధరకే చేపలు దొరకనున్నాయి.తెలంగాణకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ప్రత్యేకంగా కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దాంతో పాటుగా నాలుగు పట్టణాల్లో ఫుడ్ స్ట్రీట్ల ఏర్పాటుకు సాయం చేస్తామంది. ఈ మేరకు లోక్‌సభలో కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ స్పష్టం చేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన ఆయన ప్రధాన మంత్రి మత్స్య యోజన కింద తెలంగాణలో రూ.196.80 కోట్ల విలువైన ప్రతి పాదనలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. రాజధాని హైదరాబాద్ నగరంలో అత్యాధునిక హోల్‌సేల్ చేపల మార్కెట్, మంచిర్యాల జిల్లాలో కొర్రమీను ఉత్పత్తి, ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారుఇక రాష్ట్రంలోని మరో నాలుగు పట్టణాల్లో హెల్తీ అండ్ హైజీనిక్ ఫుడ్ స్ట్రీట్స్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి ప్రతాప రావు జాదవ్ ప్రకటించారు. బీఆర్ఎస్ ఎంపీ సురేష్ రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. హైదరాబాద్ శివారు నార్సింగి, వరంగల్, నల్లగొండ, సిద్దిపేటలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద వీటిని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఒక్కో ఫుడ్ స్ట్రీట్‌కు రూ.కోటి చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని పత్తి రైతుల కోసం సీసీఐ కొనుగోలు కేంద్రాల సంఖ్యను కూడా పెంచినట్లు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా వెల్లడించారు. ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించిన వార్షిక ఆదాయ పరిమితిని పెంచే ప్రతిపాదన ఏదీ తమ వద్ద లేదని కేంద్ర మంత్రి బీఎల్ వర్మ వెల్లడించారు.కాగా, హైదరాబాద్ నగరంలో అతిపెద్ద చేపల మార్కెట్, మంచిర్యాలలో కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయటం ద్వారా తక్కువ ధరకే చేపల లభించే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం తెలంగాణలోని చెరువులతో పాటు ఏపీ సముద్రతీరం నుంచి ఎక్కువగా చేపలు వస్తుంటాయి. అయితే సుదూర ప్రాంతాల నుంచి చేపలు దిగుమతి చేసుకుంటుండటం వల్ల చేపల ధరలు ఎక్కువగా ఉంటున్నారు. అతిపెద్ద హోల్‌సేల్ మార్కెట్లు అందుబాటులోకి వస్తే భోజన ప్రియులకు తక్కువ ధరకే చేపలు దొరకనున్నాయి

# పాతకారులో మృతదేహం..



విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని గుణదలలో ఓ పాత కారులో వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. గుణదల రామవరప్పాడు రింగ్ నుంచి విజయవాడ వైపునకు వచ్చే రహదారి వెంబడి నిలిపి ఉంచిన పాత కారులో ఓ మృతదేహం ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు, క్లూస్ టీం ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు మంగళగిరి ప్రాంతానికి చెందిన వాడుగా గుర్తించారు. గుణదల మేరీమాత తిరునాళ్లకు వచ్చి కారులో నిద్రలోనే మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# డ్రైవింగ్ లైసెన్స్ పై స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్, ఫిబ్రవరి 12, హైదరాబాద్ వాహనదారులకు అలర్ట్. నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. మార్చి 1 నుండి నిరంతరాయంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకుంటామని సిటీ పోలీసులు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం లైసెన్స్ లేని డ్రైవర్ల వల్లే జరుగుతున్నాయని తాజాగా నగర ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో.. వాహనదారులు తప్పనిసరిగా ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ వెంట ఉంచుకోవాలని సూచిస్తున్నారు. లైసెన్స్ లేని వారు వెంటనే సంబంధిత ఆర్టీఏ ఆఫీసు నుంచి దానిని పొందాలని కోరుతున్నారు.కేవలం వాహనం రోడ్లపై నడిపేవారే కాకుండా.. లైసెన్స్ లేని వ్యక్తులకు తమ వాహనాలను ఇచ్చే యజమానులపై కూడా ఇక నుంచి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిబంధనల ప్రకారం.. వాహనం నడిపే అర్హత లేని వారికి వాహనాలు ఇవ్వడం నేరమని చెబుతున్నారు. దీనివల్ల భారీ జరిమానాలతో పాటుగా ఇతర చట్టపరమైన ఇబ్బందులు సైతం ఎదుర్కోవాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ ప్రమాదానికి గురైతే.. సదరు వాహనానికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ వర్తించదని అంటున్నారు. దీనివల్ల బాధితులకు లేదా వాహన యజమానులకు తీవ్రమైన ఆర్థిక భారంతో పాటు చట్టపరమైన చిక్కులు ఎదురవుతాయని చెబుతున్నారు. ప్రజా భద్రత, రహదారి నియమాల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అంటున్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులకు సహకరించాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కోరుతున్నారు.ఇక ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి కొందరు వాహనాలు నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. పెండింగ్ చలాన్ల నుంచి తప్పించుకోవడానికి నంబరు ప్లేటును ట్యాంపర్ చేస్తున్నట్లు తెలిపారు. అటువంటి వాహనదారులపై నగర ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. వాహ నంబర్ ప్లేట్ల అంకెలు మార్చడం, నంబరు ప్లేటుపై మాస్కులు తగిలించడం, అంకెలు స్పష్టంగా కనిపించకుండా రంగు పూయడం వంటి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవంటున్నారు. భారీ జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు సైతం ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# సిలిండర్ పేలి 12 గుడిసెలు దగ్ధం

కోనసీమ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సిలిండర్ పేలింది. మంటలు భారీగా ఎగిసి పడ్డాయి. మామిడికుదురు ఆల్ క్యాస్ట్ కాలనీలో ఘటన జరిగింది. పన్నెండు పూరి గుడిసెలు మంటలకు ఆహుతి అయ్యాయి. ఆ కుటుంబాలు ఇండ్లు లేక రోడ్డున పడ్డాయి. మంటల్లో డబ్బులు, బంగారం, పిల్లల స్కూల్ సర్టిఫికెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి అంటూ బాధితుల ఆవేదన.

# బంగారు నగల కోసం ఉపాధ్యాయురాలు పై కత్తితో దాడి



గూడూరు బంగారు నగల కోసం ఓ ఉపాధ్యాయురాలు పై కత్తితో దాడి చేసిన సంఘటన గూడూరు మండలంలోని కందల వద్ద గురువారం చోటుచేసుకుంది. బాలాయపల్లి మండలం గొట్టిపాడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు హరిత విధులకు గూడూరు నుంచి ఆటోలు ప్రయాణిస్తుంది. గూడూరు మండలం తందల వద్ద నిర్మానుష ప్రదేశంలోకి తీసుకువెళ్లి ఆటోడ్రైవర్ ఆమెపై కత్తితో దాడి చేసి ఒంటిపై ఉన్న నగలతో పరారయ్యాడు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తీవ్రంగా గాయపడిన హరితను గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకు తరలించారు. ఈ ఘటన పై గూడూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లోకేష్ డిన్నర్ డిప్లొమసీ..ఎమ్మెల్యేలతో ఆత్మీయ భేటీలు!

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ పార్టీ బలోపేతం విషయంలో వినూత్న పంథా ఎంచుకున్నారు. పార్టీని గ్రౌండ్ లెవల్ నుంచి బలోపేతం చేసేందుకు సరికొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ..ఎమ్మెల్యేలు, క్యాడర్‌కు మరింత దగ్గరయ్యేలా డిన్నర్ మీటింగ్స్‌కు శ్రీకారం చుట్టారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా..ఆత్మీయ వాతావరణంలో ప్రతి రోజూ ఏడుగురు ఎమ్మెల్యేలతో భోజనం చేస్తూ..వారి మనోగతాలు తెలుసుకుంటున్నారు. ఈ నిర్ణయం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సహాన్ని నింపుతోంది. ఈ సమావేశాల్లో ప్రధానంగా నియోజకవర్గాల అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యేలను ఆరా తీస్తున్నారు నారా లోకేష్. జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తూ, వారి వ్యక్తిగత యోగక్షేమాలతో పాటు స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్నారు. సమస్య ఏదైనా ఉంటే వెంటనే పరిష్కరించేలా అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. కేవలం ఆఫీసు గోడల మధ్య కాకుండా, డైనింగ్ టేబుల్‌పై సాగే చర్చల వల్ల ఎమ్మెల్యేలతో ఎమోషనల్ బాండింగ్ ఏర్పడుతుందని లోకేష్ భావిస్తున్నారు.

# చెక్ పోస్టు దగ్గర రోడ్డు ప్రమాదం..మహిళ మృతి

తాళ్లరేవు కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి మల్లవరం సమీపంలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ చెక్పోస్ట్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు మహిళలలో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్ వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఆదే సమయంలో వెనుక నుండి లారీ రావడంతో తలపై నుండి పోవడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు యానాం కు చెందిన తస్వీర్ (20)గా బంధువులు గుర్తించారు. పోలీస్ సిబ్బంది వచ్చి సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు. ఇదే తరహాలో తరచూ ఈ భారికేడ్ల వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు వాహన చోదకులు పోలీసులపై మండిపడ్డారు.

# చందర్లపాడు లో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా కార్మికుల ర్యాలీ




చందర్లపాడు అలివేలమ్మ గుడి వద్ద నుండి సెంటర్ వరకు కార్మికుల ర్యాలీ నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు సైదులు మాట్లాడుతూ. కార్మికులు వందేళ్లకు పైగా పోరాటాలు చేసి అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో అమలవుతున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోళ్లను తెచ్చి 2025 నవంబర్ 21 నుండి అమలు చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. కార్మిక సంఘాలు, కోట్లాదిమంది భారత కార్మిక వర్గం తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన పెద్ద ఎత్తున నిరసనలు తెలిపినా ఏమాత్రం పట్టించుకోకుండా కార్పొరేట్ల ఒత్తిడితో ఈ లేబర్ కోడ్స్ అమలుకు పూనుకుంటుంది. అవి కనుక అమలు అయితే పని గంటలు పెరుగుతాయి,సంఘం పెట్టుకునే హక్కు పోతుంది, సమ్మె చేసే హక్కు పోతుంది. అంతేకాకుండా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుంది. ఇప్పటివరకు గ్రామీణ పేదలకు ఉన్న ఉపాధి గ్యారెంటీ పోయింది. వ్యవసాయానికి కనీసం మద్దతు ధరల చట్టం చేయడం లేదు. విద్యుత్ చట్టం విత్తన సవరణ చట్టం తీసుకువచ్చి రైతులకు తీవ్ర నష్టం సేకరిస్తుంది. మరోవైపు ప్రభుత్వ రంగాన్నీ ప్రైవేటీకరణ చేస్తుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈరోజు 25 కోట్ల మంది కార్మికులు కర్షకులు సమ్మెలో పాల్గొంటున్నారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు గుమ్మల ఏడుకొండలు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుజాత, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాణి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ యూనివర్సిటీ బీటెక్ విద్యార్థి దాడి ఏడుగురు నిందితుల అరెస్టు



గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీ బీటెక్ విద్యార్థి దాడి ఘటనపై చేబ్రోలు పోలీసులు వేగం పెంచారు. చేబ్రోలు ఎస్ హెచ్ ఓ పి.వీరనారాయణ,ఎస్ఐ వి.ఈశ్వరరావు తమ బృందంతో కలసి ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. దాడి చేసిన వ్యక్తులు.. దాడి ఘటనకు సంబంధించిన వీడియోని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో విస్తృతంగా సర్కులేట్ కాకముందే చేబ్రోలు పోలీసులు నిందితుల్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడికి సంబంధించి బాధిత విద్యార్థి తండ్రి అరమందల అరుణ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ తరలించారు.

ఈ ఘటనలో ఏడుగురుపై కేసులు నమోదు చేసినట్లు చేబ్రోలు పోలీసులు వెల్లడి చేసారు.దారా పరిమళ్ రిహాన్ ఏ లక్కీ, వెలిశెట్టి ఆదర్శ్ బాబు, కా సోమ శేఖర్ ఏ సోము, రాపోలు తిరుపతిరావు, నందం బాల కోటేశ్వరావు, త్రోవగుంట బాల సాయిరామ్, కొత్తా సాయి అమర్ నాథ్ లను అరెస్టు చేసారు.

## ఘనంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

హైదరాబాద్ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ తన 24వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గురువారం నాడు కమిషనరేట్ కార్యాలయంలో వేడుకలు అంబరాన్నంటాయి. ఈ వేడుకల్లో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సమాజం పట్ల తమకున్న బాధ్యతను చాటుతూ పోలీసులు పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగుల ప్రాణాలు కాపాడేందుకు పోలీస్ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కమిషనరేట్ ప్రాంగణంలో సీపీ మరియు ఇతర ఉన్నతాధికారులు మొక్కలు నాటారు. ప్రజలతో మమేకమవుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ.... ఐటీ కారిడార్ మరియు పరిసర ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షించడంలో సైబరాబాద్ పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. సాంకేతికతను జోడించి నేర నియంత్రణలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నామని, అదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీలు, డీసీపీలు, ఏసీపీలు మరియు పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలు బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు అందించిన నిర్వాకులు



బద్వేల్ నియోజకవర్గంలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ లంకమల్లేశ్వర రామలింగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి వేడుకల ఆహ్వాన పత్రికను గురువారం బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు కె విజయమ్మ బద్వేల్ ఇంచార్జ్ రితిష్ కుమార్ రెడ్డి కు అందజేయడం జరిగిందఆలయ కమిటీ చైర్మన్ బీరం చంద్రశేఖర్ రెడ్డి, బద్వేల్ మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బిజీవేముల రామచంద్రారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు కలిసి.. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఇంచార్జ్ రితేష్ రెడ్డి ని స్వయంగా కలిసి ఈ వేడుకలకు రావాల్సిందిగా ప్రేమపూర్వకంగా ఆహ్వానించారు.వచ్చే ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారం నాడు జరగనున్న స్వామి వారి కళ్యాణోత్సవం ఇతర విశేష పూజా కార్యక్రమాల్లో భక్తులందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు

## తిరుపతి తాగునీటి సమస్యకు హెచ్ ఎన్ ఎస్ ఎస్, జిఎన్ ఎస్ ఎస్ త్వరగా పూర్తి చేయండిః అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆరణి వినతి



తిరుపతిః తిరుపతి, తిరుమల తాగునీటి కొరత తీర్చేందుకు హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకం ద్వారా కళ్యాణి డ్యాంకు నీరందించడంతోపాటు గాలేరు - నగరి సుజల స్రవంతి ద్వారా బాలాజీ రిజర్వాయర్ కు నీరు అందించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. తక్షిణ నీటి అవసరాల కోసం 85 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో గురువారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తిరుపతి, తిరుమల తాగునీటి కొరతపై మాట్లాడారు. తిరుపతి నగరానికి తాగునీరు అందించే వ్యవస్థ 30 ఏళ్ళ కిందటిదని ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తీసుకెళ్ళారు. నగర జనాభా త్వరితగతిన పెరిగి ప్రస్తుతం లక్ష పది వేల ఇళ్ళులే కాకుండా ఆస్పత్రులు, విద్యాసంస్థలు, హెటల్స్, హోమ్ స్టే, ఇతర వాణిజ్య సంస్థలు భారీగా పెరిగాయని ఆయన చెప్పారు. దీంతో తిరుపతిలో రెండు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నామని ఆయన సభ దృష్టికి తీసుకెళ్ళారు. కాగా ప్రస్తుతం తిరుపతి 68 ఎంఎల్ డి , తిరుమలకు 20 ఎంఎల్ డి నీటిని తెలుగుగంగా, కళ్యాణి డ్యాం ద్వారా అందిస్తున్నట్లు ఆయన ప్రభుత్వానికి విన్నవించారు. తెలుగు గంగ నుంచి నీటి తరలింపు పెంపుకు ఎండి పుత్తూరు నుంచి మంగళం వరకు నిర్మంచ తలపెట్టిన రెండవ పైప్ లైన్ పనులకు టిటిడి నలభై కోట్లు కేటాయించగా ఐదు కోట్లు టిటిడి విడుదల చేసి 35 కోట్ల రూపాయల విడుదలను టిటిడి పెండింగ్ లో ఉంచిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న పంపింగ్ మరియు డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ ఆధునీకరించి హయ్యర్ డయామీటర్ పైపులు, ట్యాంకుల సహాయంతో మిట్ట ప్రాంతాలకు కూడా తగిన ప్రెషర్ తో నీటిని అందించేందుకు టిటిడి ఇవ్వాల్సిన 35 కోట్లకు తోడు అదనంగా 50 కోట్లు మంజూరు చేయాలని అసెంబ్లీ ద్వారా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అభ్యర్థించారు. హంద్రీ?నీవా సుజల స్రవంతి ద్వారా కళ్యాణి డ్యాంకు నీటిని అందించే పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూలపల్లి చెరువు వద్ద శంఖుస్థాపన చేశారని ఈ పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆయన సభ దృష్టికి తీసుకెళ్ళారు. అలాగే గాలేరు?నగరి సుజల స్రవంతి పథకం ద్వారా బాలాజీ రిజర్వాయర్ కు నీటిని అందించే కార్యక్రమానికి సంబంధించి అటవీ శాఖ అనుమతులను పొందేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ చొరవ చూపి పరిష్కరించాలని ఆయన కోరారు. దీనిపై రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇస్తూ పుణ్యక్షేత్రమైన తిరుపతి, తిరములకు తాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారని త్వరలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ కు టెండర్లు పిలిచి కళ్యాణి డ్యాంకు నీరందించే ప్రక్రియను వేగవంతం చేస్తామని చెప్పారు. అలాగే జిఎన్ ఎస్ ఎస్ భూసేకరణ, అటవీ అనుమతుల సమస్య ఉన్నా బాలాజీ రిజర్వాయర్, మల్లెమడుగు రిజర్వాయర్ లకు నీరు నింపే పనులను వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు.

# ఏపీ హై కోర్టు అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి బాధ్యతల స్వీకరణ




అమరావతి,12 ఫిబ్రవరి: ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి గురువారం బాధ్యతలు స్వీకరించారు.హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి చేత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు.అదనపు న్యాయమూర్తి బాలాజి మెడమల్లి వైయస్సార్ కడప జిల్లా రాజంపేటలో జన్మించారు. హైదరాబాద్ లో న్యాయ శాస్త్ర విద్యను పూర్తి చేసుకున్న ఆయన న్యాయవాది గూడపాటి వెంకటేశ్వరరావు వద్ద జూనియర్ గా ప్రాక్టీస్ ప్రారంభించారు.2004 నుండి 2006 వరకు ఏజీపీగా పనిచేశారు.2018లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ గా సేవలందించారు.

ఈకార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు,అదనపు సొలిసిటర్ జనరల్ చల్ల ధనంజయ,అడ్వకేట్ జనరల్ డి. శ్రీనివాస్,బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి,హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి లో కదం తొక్కిన కార్మిక వర్గం

తాడేపల్లి సాయిబాబా గుడి వద్ద నుండి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమెరికా - భారత్ వాణిజవాప్పందానికి వ్యతిరేకంగా పోరుబాట పట్టారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

వ్యవసాయ రంగానికి హాని చేసేందుకు తీసుకొచ్చే విధానాలను చట్టాలను వ్యతిరేకించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు కోడ్ లు తెచ్చి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తే ఊరుకోమని అన్నారు.

## మార్చి 1న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు రాక

## ఖమ్మంలో భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజాబలం)** ఖమ్మం మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు మార్చి 1న ఖమ్మంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు అటల్ బిహారి వాజ్ పేయి ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దుద్దుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా మాజి ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఖమ్మం వస్తున్నారని, వారితోపాటు ప్రముఖ కవి, రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి, అఖిలభారత సామాజిక సమరసత కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్, రాష్ట్ర మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఖమ్మం ఎస్సార్ గార్డెన్ లో జరిగే అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలలో 'అటల్ జీకి అక్షర నీరాజనం కవితా సంకలనం' పుస్తక ఆవిష్కరణ ఉంటుందన్నారు. భారతదేశాన్ని ప్రగతి బాటలో నడిపిన మహా నాయకుడు వాజ్ పేయి అని, వారు చూపిన మార్గాన్ని భావితరాలకు చేరేవిధంగా శతజయంతి వేడుకలను ఖమ్మంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మందడపు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వడ్లమూడి సురేష్, కోశాధికారి మల్లెంపాటి రమేష్, కార్యదర్శులు యలమందల మధు, బోళ్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు




## నాళం సతీష్ ఆధ్వర్యంలో రాజశ్యామల యాగంలో మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజాబలం)** ఖమ్మం నగరంలోని 47వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాళం సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజశ్యామల యాగం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొని ఆశీస్సులు అందుకున్నారు పూజల అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని నగర మేయర్ పునకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, మార్కెట్ డైరెక్టర్ తల్లాడ రమేష్, డివిజన్ అధ్యక్షులు మరియు ఇతర ప్రముఖులు ప్రారంభించారు ధ్వజస్తంభం 5వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికి నాళం సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ అధ్యక్షులు షేక్ జాని మియా, లింగు స్వామి, నాగరాజు, గణేశ్, ఉపేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను విజయవంతం చేయాలి.

## వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఫిబ్రవరి నెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సౌజన్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ మెన్ మరియు ఉమెన్ పోటీలను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

గురువారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ నిర్వాహకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి ఒక్కరు మక్కువ పెంచుకోవాలని, క్రీడలు ఆడడం పట్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్ద పీట వేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నమనేని శ్రీ కుమార్, ఉపాధ్యక్షులు కోళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అజ్మీర్ రామదాస్, ఈసీ మెంబర్ పైలారం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ స్టార్ట్ అప్ నుంచి వినూత్న ఆవిష్కరణ

## భారతదేశపు మొట్టమొదటి డిజిటల్ ఆస్ట్రో వాల్ క్లాక్ "ఈక్షన్ డిజిటల్ ఆస్ట్రో వాల్ క్లాక్ -- కొత్త 'ఆస్ట్రో-టెక్' విభాగానికి నాంది




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్‌కు చెందినటువంటి స్టార్ట్ అప్ "సోహన్ సితార ప్రైవేట్ లిమిటెడ్" రూపొందించినటువంటి భారతదేశపు మొట్టమొదటి డిజిటల్ ఆస్ట్రో వాల్ క్లాక్ "ఆస్ట్రో-టెక్" అనే కొత్త తరహా విభాగంలో ప్రత్యేక గుర్తింపును సంపాదిస్తోంది.

రోజువారీ జీవితంలో పంచాంగ వివరాలు మరియు శుభ సమయాలు తెలుసుకోవడానికి పంచాంగ పుస్తకాలు లేదా మొబైల్ యాప్స్‌ను తరచుగా చూడాల్సి వస్తుందనే ఒక సాధారణ పరిశీలన నుంచే ఈ ఆలోచన పుట్టింది.

ఆ ఆలోచనే డిజిటల్ ఆస్ట్రో వాల్ క్లాక్ రూపంలో సాకారమైంది. ఇది కేవలం సమయం చూపించే గడియారం మాత్రమే కాదు; తిథి, నక్షత్రం, రాహుకాలం, యమగండం, సూర్యోదయం-సూర్యాస్తమయం వంటి పంచాంగ వివరాలు మరియు రోజువారీ దేవత ఫోటోలను ప్రత్యక్షంగా చూపిస్తూ, మన రోజువారీ కార్యక్రమాలను సంప్రదాయం మరియు ఆధ్యాత్మికతకు అనుగుణంగా ప్లాన్ చేసుకోవడానికి సహాయపడుతుంది.

స్మార్ట్‌ఫోన్లు, నోటిఫికేషన్ల ఆధిపత్యం ఉన్న ఈ వేగవంతమైన కాలంలో, ఈ ఆవిష్కరణ కుటుంబాలను మళ్లీ సంప్రదాయ జీవనశైలికి దగ్గర చేస్తోంది.

సోహన్ సితారా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో "ఈక్షన్" బ్రాండ్‌గా రూపొందిన ఈ డిజిటల్ ఆస్ట్రో వాల్ క్లాక్, ఆధునిక సాంకేతికతతో పాటు భారతీయ పంచాంగ జ్ఞానాన్ని కలిపిన ప్రత్యేక డిజిటల్ గడియారం గా ఎదుగుతోంది. పేటెంట్ కోసం దరఖాస్తు ఇప్పటికే దాఖలు చేయబడింది మరియు ప్రస్తుతం అది పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియలో ఉంది. సాధారణ గడియారాలు గంటలు, నిమిషాలు మాత్రమే చూపిస్తే, ఈ గడియారం తిథి, నక్షత్రం, రాహుకాలం, యమగండం, అమృత ఘడియలు, సూర్యోదయం--సూర్యాస్తమయం వంటి పంచాంగ వివరాలను ఒకే చూపులో అందిస్తుంది.

మాస్ కమ్యూనికేషన్స్ ఉ జర్నలిజంలో పీజీ పూర్తి చేసిన వ్యవస్థాపకుడు వి. శ్రవణ్ కుమార్, రోజువారీ జీవితంలో ఒక సాధారణ లోటును గమనించి ఈ ఆలోచనకు రూపం ఇచ్చారు. పంచాంగ సమాచారం పుస్తకాలు, క్యాలెండర్లు, మొబైల్ యాప్స్‌లో ఉన్నప్పటికీ, అవి విడివిడిగా ఉండటం వల్ల అందరికి ఒకేసారి అందుబాటులో ఉండడం కష్టమని ఆయన గుర్తించారు. అందుకే ఇంట్లో లేదా కార్యాలయంలో గోడపై ఎప్పుడూ కనిపించే విధంగా ఆ సమాచారాన్ని అందించే ఒక స్థిర పరిష్కారం అవసరమని భావించారు.

"సాంకేతికత సనాతన సంప్రదాయాన్ని అందరికి మరింత చేరువ చేయడానికి ఉపయోగపడాలి," అని శ్రవణ్ కుమార్ అంటున్నారు. "డిజిటల్ ఆస్ట్రో వాల్ క్లాక్ ద్వారా సమయం, సంస్కృతి, రోజువారీ ప్రణాళిక అన్నీ ఒకే చోట సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనుకున్నాం."

అనేక దశల ప్రోటోటైపింగ్, పరీక్షల అనంతరం రూపొందిన ఈ గడియారం, ఆటోమేటిక్ గా రోజువారీ పంచాంగ వివరాలను సులభంగా అర్థమయ్యే విధంగా డిజిటల్ డిస్ప్లేతో కలిపి అందిస్తోంది.

ఈక్షన్ డిజిటల్ ఆస్ట్రో వాల్ క్లాక్ ప్రాచీన హిందూ పంచాంగ సంప్రదాయాన్ని మరింత బలపరిచే విధంగా రూపొందించబడింది. మన పూర్వీకులు శతాబ్దాలుగా తిథి, నక్షత్రం, రాహుకాలం, యమగండం, ముహూర్తాలు వంటి పంచాంగ అంశాలను ఆధారంగా చేసుకుని రోజువారీ కార్యక్రమాలను, పూజలు, శుభకార్యాలు మరియు ముఖ్య నిర్ణయాలను చేపట్టేవారు. కాలక్రమేణా ఈ సంప్రదాయం పుస్తకాలు, క్యాలెండర్లు లేదా కొద్దిమందికి మాత్రమే తెలిసిన విషయంగా మారిపోయింది.

ఈ డిజిటల్ ఆస్ట్రో వాల్ క్లాక్ ఆ ప్రాచీన జ్ఞానాన్ని మళ్లీ ప్రతి ఇంటి గోడపైకి తీసుకువస్తోంది. పంచాంగ వివరాలను ప్రతిరోజూ సులభంగా, స్పష్టంగా అందిస్తూ, కుటుంబ సభ్యులందరికీ శుభ సమయాల పట్ల అవగాహన కలిగిస్తుంది. పెద్దలు చెప్పిన పద్ధతులను గుర్తు చేస్తూ, కొత్త తరం కూడా సంప్రదాయాన్ని అనుసరించేలా ప్రోత్సహిస్తుంది.

సాంకేతికతను ఉపయోగించి పంచాంగాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, ఈ గడియారం కేవలం సమయం చూపే సాధనం మాత్రమే కాకుండా, మన సంస్కృతి, విశ్వాసం మరియు ఆధ్యాత్మిక జీవన విధానాన్ని కొనసాగించే ఒక ఆధునిక వారసత్వంగా నిలుస్తోంది.సాధారణ గ్యాడ్జెట్‌గా కాకుండా, ఒక ఉపయోగకరమైన దినచర్య సాధనంగా రూపుదిద్దుకున్న ఈ గడియారం, హైదరాబాద్‌లో పెరుగుతున్న చిన్న స్థాయి సాంకేతిక వ్యాపార ఆవిష్కరణలకు ఒక ప్రతీకగా నిలుస్తోంది. భారతీయ జీవనశైలికి అనుగుణంగా రూపొందిన ఉత్పత్తుల వైపు జరుగుతున్న మార్పుకు ఇది ఒక ఉదాహరణగా కనిపిస్తోంది.

ఈక్షన్ డిజిటల్ ఆస్ట్రో వాల్ క్లాక్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ మరియు కంపెనీ వెబ్‌సైట్ www.astrowallclocks.com ద్వారా కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంది.

ఈ డిజిటల్ ఆస్ట్రో వాల్ క్లాక్ ప్రస్తుతం తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీష్ భాషల్లో అందుబాటులో ఉంది. వివిధ రాష్ట్రాల వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రాంతీయ భాషల్లో సమాచారాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా రూపొందించబడింది. ఫ్రా: 6300505909

## వేములవాడలో మొదలైన మున్సిపల్ క్యాంపు రాజకీయాలు.

## మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రభుత్వ విప్ ఆది వ్యూహం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం రోజున వెలువడనున్న సందర్భంలో వేములవాడ స్థానిక రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ పార్టీ ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ తమ తమ మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేసిన అభ్యర్థులను క్యాంపులకు తరలించడం గురువారం రోజున జరిగింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన 28 వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను ప్రత్యేక బస్సులో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రహస్య ప్రాంతానికి గురువారం రోజు రాత్రి తరలించడం జరిగింది. అలాగే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన కౌన్సిలర్లుగా అభ్యర్థులను కూడా రహస్య ప్రాంతానికి తరలించేందుకు వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో వ్యూహరచన చేస్తున్నారు. శుక్రవారం రోజున మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న తరుణంలో ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు అభ్యర్థుల లొంగకుండా ఉండేందుకు అధికార పార్టీ అయినా



కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ అయినా బీఆర్ఎస్ పార్టీ లు క్యాంపు రాజకీయాలకు తెర లేపారు. వేములవాడ మున్సిపాలిటీపై ఎలాగైనా కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పట్టుదలతో ఉన్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫలితాల కంటే ముందే అభ్యర్థులందరిని ఏకతాటిపైకి తీసుకొని వచ్చారు . శుక్రవారం వెలువడే మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో చైర్మన్ పీఠం దక్కించుకునే విషయంలో కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ, తమ తమ అభ్యర్థులను కాపాడుకునే పనిలో నిమగ్నమైనారు. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ తమ తమ వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేసిన అభ్యర్థులను క్యాంపులకు తరలిస్తుండడంతో వేములవాడ రాజకీయం ఒక్కసారిగా ఉత్కంఠ పరాకాష్టకు చేరింది. బిజెపి పార్టీలో వర్గ విభేదాలు వల్ల గెలిచే అభ్యర్థులు విషయంలో అధిష్ఠానం ఒక వర్గం, మాజీ రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు వేములవాడ స్థానిక నాయకుడు ప్రతాప్ రామకృష్ణ మధ్య అవగాహన రాహిత్యంతో ఎటు తేల్చుకోలేని పరిస్థితిలో బిజెపి అధినాయకత్వం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ప్రకారం తెలుస్తుంది. ఏది ఏమైనా శుక్రవారం జరిగే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఏ పార్టీ వేములవాడ మున్సిపల్ పై జెండా ఎగురవేస్తుందో శుక్రవారం సాయంత్రం వరకు వేచి ఉండవలసిన అవసరం ఉంది.

# జలమండలి చర్యలను అరికట్టాలి.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 12 ఫిబ్రవరి 2026**జలమండలి 18 వ డివిజన్ అధికారులు గత ఐదు సంవత్సరములు నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండి ప్రజల ఇతి బాధలను పరిగణ లోకి తీసుకోకుండా, నీటి సరఫరా చేసిన దాఖలాలు లేకున్నను, లెక్కా పత్రం లేని నీటి బిల్లులు మరియు వాటిపై అదనపు రుసుములు కట్టాలని ప్రజలను వత్తిడి చేస్తున్నారు, రుసుము కట్టని యెడల నీటి సరఫరా ఆపు చేస్తామని దౌర్జన్య కర పద్ధతి అవలంబిస్తున్నారు. అసలుకు అమాయకులైన ప్రజలను ఇబ్బందిల పాలు చేయడం మినహా నీటి సరఫరా అయినది కానిది లెక్క చూడ వలసిన జలమండలి సిబ్బందిపై చట్ట పరిధి ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని పురజనుల కార్యచరణ కమిటీ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. పంచాయతీ సమయములో మరియు మునిసిపల్ కౌన్సిల్ సమయములో, ప్రస్తుతం గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనము అయ్యేవరకు కూడా మురుగునీటి వ్యవస్త, పైప్ లైన్ లు వేయడం, జలమండలి సిబ్బంది జీత భత్యాలు కౌన్సిల్ తరపున చెల్లిస్తూ వచ్చిన దరిమిలా ప్రజలనుండి మళ్లీ చెల్లించమని వత్తిడి చేయడం ఎంతవరకు సబబనీ ప్రశ్నించడం జరిగినది. విషయ పరిజ్ఞానం లేని, బాధితుల ఇతి బాధలు తెలియని కొంత మంది స్థానిక కాలనీ సంఘాల వారి బృందం జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ ను కలసి తడిసి మోపడైన నీటి సరఫరా రకమును మూడు కిస్తులుగా, ఆరు నెలల పరిధిలో కట్టడానికి ఒప్పుకొని పురజనులకు మేలు చేసినట్లు ప్రగల్భాలు పలుకు తున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రజలకు త్రాగు నీటి వ్యవస్త చట్టబద్ధతతో కూడుకున్న హక్కనీ, అట్టి వనరులు అందుబాటులోకి తేవడం ప్రజా స్వామ్య ప్రభుత్వం బాధ్యత అని పురజనుల కార్యచరణ కమిటీ సభ్యులు ముక్త కంఠంలో తెలియ జేసినారు. అందుకు బిన్నముగా జలమండలి అధికారులు అవలంబిస్తున్న దుశ్చర్యలను వివరిస్తూ గతములో మేనేజింగ్ డైరెక్టర్ ని కలువగా ఈ విషయమై తెలంగాణ ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళి అనుమతి తీసుకొని ప్రజలకు సానుకూలంగా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినదనీ తెలియ జేసినారు. కావున సంబంధిత విషయమును ముఖ్య మంత్రి దృష్టికి తొందరగా తీసుకెళ్ళి పరిష్కార మార్గం సుగమం చేయాలని మణికొండ పురజనుల కార్యచరణ కమిటీ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో పురాతన మణికొండ, పుప్పాలగూడ, నెక్నంపూర్ నివాసులతొ పాటు మాజీ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, సీతారాం ధూళిపాళ, బీరప్ప, సిద్దప్ప, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, వెంకటేశ్వర కాలనీ ఉపేంద్రనాథ్ రెడ్డి, తిరుమల హిల్స్ అందే లక్ష్మణ్ రావు, క్వార్టర్స్ భాను చందర్, పాయినీర్ కాలనీ మొహమ్మద్ ఆరిఫ్, శ్రీలక్ష్మినగర్ సుమ నళిని, శివపురి కాలనీ మధు, షేక్ ఆరిఫ్, రేఖ, బాలకృష్ణ, రమణ తది తరులు పాల్గొన్నారు.

# జి.సి.ఎం.సి కమిషనర్ శ్రీజన ఐ.ఏ.ఎస్ ను కలిసిన బి.ఆర్.ఎస్ నాయకులు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 12 ఫిబ్రవరి 2026**గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలను చేపట్టిన శ్రీజన ఐ.ఏ.ఎస్ ను మర్యాద పూర్వకముగా భారత రాష్ట్ర సమితి నాయకులు కలవడం జరిగినది. అట్టి సమయములో గత ఐదు సంవత్సరములుగా స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను, ప్రజల ఇతి బాధలను పరిగణలోకి తీసుకోకుండా మసులుతున్న అధికారుల చేపట్టిన విషయాలను తెలుపుతూ వినతి పత్రం సమర్పించడం జరిగినది. ప్రత్యేకముగా నిలువ నీడ లేకుండా పనిచేస్తున్న డ్వాక్రా మహిళల సంక్షేమం దృష్టా పాత మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్ స్థలం కేటాయించమని కోరడమైనది. అట్లాగే గతం నుండి నవజ్యోతి యువజన సంఘం మణికొండ వారు క్రికెట్ ఆట స్థలమును కాపాడుతూ వస్తున్న విషయం జగమెరిగిన సత్యం కాగా అదే స్థలములో ఈ మధ్యన క్రొత్తగా ఏర్పాటు గావించిన క్రికెట్ ఆట స్థలమును వారికి నిర్వహణా బాధ్యతలను అప్పజెప్పాలని కోరాడ మయినది. ఆస్తి పన్ను విషయమై గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇంటి బాడుగ లెక్క ప్రకారం వసులు చేస్తున్నారని, ఇక్కడ మాత్రం ఆస్తి విలువ ప్రకారం హెచ్చు తగ్గ విధముగా వసూలు చేస్తున్నారని కావున అందరికీ సమ న్యాయం పాటించాలని కోరడమైనది. గత ఎండా కాలంలో నీటి సరఫరా విషయంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని, ప్రత్యేకించి క్యాన్ నంబర్ లేని వారు ట్యాంకుల ద్వారా నీటి సౌకర్యం కోసం మరి ఇబ్బందుల పాలవుతున్నారని, సంబంధిత విషయమై క్యాన్ నంబర్ తో సంబంధం లేకుండా సమ న్యాయం పాటిస్తూ అందరికీ నీటి సరఫరా అయ్యేలా చూడాలని ప్రజలకు సహాయ సహకారాలు అందజేయాలని వినతి పత్రం ద్వారా తెలియ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, భాను చందర్, మొహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, రేఖ, జై రామ్, యాలాల కిరణ్, బాబు రావు తది తరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నిరసన TSPE JAC




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజాబలం)** ఖమ్మం అఖిలభారత కేంద్ర విద్యుత్ ఉద్యోగుల కార్మిక సంఘాలు ఇచ్చిన ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ తరఫున ఖమ్మంలో జేఏసీ ఈరోజు విద్యుత్ సూపరెండెటెంట్ ఇంజనీర్ కార్యాలయంలో భోజనం విరామ సమయంలో నిరసన కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమంలో చైర్మన్ 1104 టి. శేషగిరి, కన్వీనర్ TGPEA ఇంజనీర్స్ అసోసియేషన్ ADE ఆనంద్ సెక్రెటరీ జనరల్ 327.వీ సత్యనారాయణ రెడ్డి కో కన్వీనర్ TPDEA డిప్లమో అసోసియేషన్ నాగమల్లేశ్వరరావు, వైస్ చైర్మన్ TSEAEA అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ CITU వీ. ప్రసాద్ వైస్ చైర్మన్ 1535. వీ. శ్రీనివాస్ దీజ అసోసియేషన్ తరపున ఏఈ నాగేశ్వరరావు, OC అసోసియేషన్ తరపున జి. నరేష్ కుమార్ SC మరియు St అసోసియేషన్ తరపున ఎడిఇ రామకృష్ణ, అకౌంట్స్ ఆఫీసర్ తరపున కృపాకర్ ముస్లిం మైనారిటీ తరఫున ఖాదర్ బాబా ఏడిఈ, అకౌంట్స్ అధికారులు మురళి శ్రీధర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు జేఏసీ తరపున వినతి పత్రాన్ని ఖమ్మం సూపరిండెంట్ SE ఈ. శ్రీనివాస చారి కి డిఇటి బాబురావు కి కార్యాలయం వద్ద జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు అందజేసినారు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమం జరిగింది. ప్రైవేటీకరణ వల్ల సాధారణ ప్రజలకు రైతులకు సబ్సిడీలు ఇవ్వలేమని దీనివలన ప్రగతి కుంటుపడుతుందని అంతేగాక ఈ ప్రభావం అన్ని రంగాలపై పడుతుందని కావున అనేక మందికి ఇబ్బంది కలగజేసే ప్రైవేటీకరణను తక్షణం ఉపసంహరించుకోవాలని మాట్లాడిన వక్తలు డిమాండ్ చేసినారు జేఏసీలో సభ్యులు ఉదయము 12 గంటలకు కార్యాలయ గేటు వద్ద నుండి ప్రదర్శనగా ఈ నిరసన కార్యక్రమానికి హాజరైనారు ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో కార్యాలయం వారు ade బాలాజీ, సంజీవ్ కుమార్, సీతారామయ్య, రవికుమార్, కిరీటా చారీ ,సీతయ్య, యుగంధర్ రామారావు,రజిని, కల్పన పలువురు ఇంజనీర్లు అకౌంట్స్ అధికారులు కార్యాలయ సిబ్బంది, ఆర్టిజన్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు రాబోయే రోజులలో ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి మెరుగైన జీతాలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా లేబర్ కోర్టులకు వ్యతిరేకంగా పోరాడవలసి ఉంటుందని తెలియపరిచారు

# సిసి కెమెరాల పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 12:**మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలో ఓట్ల లెక్కింపు కోసం అలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన మజీద్పూర్ లోని శ్రీ టి చైతన్య హై స్కూల్ లో, మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన జగ్గం గూడాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటికి సంబంధించి బైబిల్ కాలేజీ లలో 14 టేబుళ్లతో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఒక్కొక్క టేబుల్ కు ఒక సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లతో కలిపి మొత్తం 153 సిబ్బందితో ఉదయం 8 గంటల నుండి మొదలు పెట్టి ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. లెక్కింపు ప్రక్రియ మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు మధ్య నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజల ప్రశాంతతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా, ముందస్తు భద్రతలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండడానికి లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలలో 500రేడియస్ లోపల ఐదుగురికి మించి గుమిగూడరాదని, నిబంధనలు అతిక్రమించినట్లయితే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

# టి ఏ వి ఐ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి ప్రాణప్రయస్థితి నుండి కాపాడిన యశోద హాస్పిటల్ వైద్యుల బృందం




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లాకు చెందిన వాసుదేవమూర్తి(78) అనే పేషంటు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ వైద్యులు అత్యంత క్లిష్టమైన ట్రాన్స్ కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ (టి ఏ వి ఐ) ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి ప్రాణాపాయం నుండిరక్షించారు ఆయన త్రీవత్రమైన అయోర్టిక్ స్టెనోసిస్ (గుండెవాల్వ్ కుంచించుకుపోవడం) సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు వాసుదేవమూర్తి అకస్మాత్తుగా శ్వాస తీసుకోవడంలో త్రీవత్రమైన ఇబ్బందిపడుతూ, అత్యవసర స్థితిలో ఆసుపత్రికితీసుకురాబడ్డారు పరిస్థితి వేగంగా విషమిస్తుండడంతో ఆయనకు వెంటనే వెంటిలేటర్ సపోర్ట్ అందించాల్సి వచ్చింది ఎకోకార్డియోగ్రఫ మరియు సిటీ అయోర్టోగ్రఫీ పరీక్షలు నిర్వహించగా గుండెలోని అయోర్టిక్ వాల్వ్ త్రీవంగా ఇరుకైనట్లు నిర్ధారణ అయింది సకాలంలో చికిత్స అందకపోతే ఇది ప్రాణాంతకంగా మారేఅవకాశం ఉన్న అత్యంత క్లిష్టమైన పరిస్థితి పేషేంట్ వయస్సు అప్పటికేఉన్న త్రీవత్రమైన అనారోగ్య పరిస్థితులు మరియు ఓపెన్-హార్ట్ సర్జరీవల్లకలిగే అధిక ప్రమాదాన్ని పరిగణనలోకి తీసుకున్న కార్డియాలజీ బృందం కోత లేకుండా అత్యా ధునిక టి ఏ వి ఐ పప్రక్రియను తక్షణమే నిర్వహించాలని నిర్ణయించింది జనవరి 2026లో కుడిఫెమోరల్ ఆర్టరీ ద్వారా 26 యం యం మెడ్ట్రానిక్ ఎవోలట్ పి ఆర్ ఓ ప్లస్ వాల్వ్ ను ఉపయోగించి ఈ పప్రక్రియను విజయవంతం గా పూర్తిచేశారు సర్జరీతర్వాత పేషేంట్ ఆరోగ్యం వేగంగా మెరుగుపడింది. ఆయనను వెంటిలేటర్ సపోర్ట్ నుండితొలగించగా శ్వాస తీసుకోవడంలో ఎటువంటిఇబ్బందిలేకుండా స్థిరమైన మరియు ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారు ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ డాక్టర్ జగదీష్ మాదిరెడ్డి (కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్) మాట్లాడుతూ త్రీవత్రమైన అయోర్టిక్ స్టెనోసిస్ ఉన్న వృద్ధులకు మరియు ఓపెన్-హార్ట్ సర్జరీచేయలేని హై-రిస్క్ రోగులకు టి ఏ వి ఐ ఒక వరం లాంటిది ఈ పేషేంట్ ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికివచ్చారు సకాలంలో స్పందించడం వల్లఆయన ప్రాణాలు కాపాడగలిగాం టి ఏ వి ఐ అనేది అత్యంత సంక్లిష్టమైన పప్రక్రియి దీనికిఖచ్చి తమైన పణ్రాళిక మరియు నైపుణ్యం అవసరం తెలుగు రాష్ట్రాల్లో స్వతంత్రంగా టి ఏ వి ఐ నిర్వహించడానికి సర్టిఫికేషన్ పొందిన అతికొద్దిమంది కార్డియాలజిస్టులలో ఒకరిగాచికిత్సకు చాలా తక్కువ అవకాశాలు ఉన్న పేషేంట్లకు ఇటువంటిఅత్యా ధునిక చికిత్సను అందించడం నాకు ఎంతో సంతృప్తిని ఇస్తుంది ఖమ్మం వంటిజిల్లాల్లోని రోగులకు కూడా అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందుబాటులోకి తీసుకురావ డానికి మేము కట్టుబడి ఉన్నావ్ అన్నా రు యశోద హాస్పిటల్స్ అధునాతన స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్స్ లో అగగ్రామిగా ఉంటూ నిపుణులైన వైద్యులు మరియు అత్యాధునిక సాంకేతికతతో పప్రంచ స్థాయి గుండెసంరక్షణను అందిస్తోంది.

యశోద గ్రూప్ గురించి యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన పజ్రలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోంది. సమర్ధవంతమైన నాయకత్వం మరియు బలమైన యాజమాన్యం క్రింద యశోద గ్రూప్ అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య చికిత్సను అందించే'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎదిగింది పేషెంట్ల అవసరాలకు అనుగుణంగా అరుదైన మరియు క్లిష్టమైన పప్రక్రియిల కోసం సైతం విప్లవాత్మక సాంకేతికతను ఉపయోగిస్తూ యశోద గ్రూప్ ప్రయోగాత్మకమైన వైద్య విభాగంలోనూ అత్యాధునిక రోగ నిర్ధారణ మరియు చికిత్సా సేవలను అందిస్తోంది అన్నారు

# సైబరాబాద్ పోలీస్ 24వ ఆవిర్భావ దినోత్సవం:

## విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన



**కూకట్పల్లి (ప్రజాబలం) ఫిబ్రవరి 12:** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఏర్పడి 24 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, గురుమూర్తి నగర్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలానగర్ పోలీసులు ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబరాబాద్ పోలీసుల ప్రస్థానం మరియు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.

సాంకేతికతతో శాంతి భద్రతల పరిరక్షణ:

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలానగర్ ఇన్స్పెక్టర్ ( సీఐ) నర్సింహా రాజు మాట్లాడుతూ, సైబరాబాద్ పోలీస్ వ్యవస్థ ప్రారంభం నుండి నేటి వరకు సాధించిన పురోగతిని వివరించారు. రాష్ట్రంలోనే అత్యంత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, సమర్థవంతమైన వ్యవస్థగా సైబరాబాద్ పోలీస్ ఎలా రూపాంతరం చెందిందో విద్యార్థులకు వివరించారు.

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తత అవసరం: నేటి డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై కనీస అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కొన్ని కీలక సూచనలు చేశారు. అపరిచితులకు బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్, ఆధార్ లేదా పాన్ కార్డ్ నంబర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకూడదు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటేనే మోసపోకుండా ఉండగలమని స్పష్టం చేశారు.

వేడుకల్లో భాగంగా బహుమతుల ప్రధానం:

అనంతరం సి.ఐ నర్సింహా రాజు, ఎస్.ఐలు సరితా రెడ్డి, వినోద్ కుమార్, హాజీ మియా తదితరులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిధ తరగతులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పోలీసు అధికారులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రతను దెబ్బతీసే నూతన లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి... సత్యం శ్రీరంగం




**కూకట్పల్లి (ప్రజబలం) ఫిబ్రవరి 12:** దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక కార్మికులు వారి హక్కులు, ఉద్యోగ భద్రతను దెబ్బతీసే నూతన లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి డా. సత్యం శ్రీరంగం డిమాండ్. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం త్వరలో అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక రంగానికి ఉరితాళ్లుగా మారబోతున్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకోకపోతే కార్మిక వర్గాల నుండి నిరంతర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘల పిలుపుతో తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక సంఘాలు ఐఎన్ టియుసి, సిఐటియు, ఏఐటియుసి, హెచ్ఎమ్ఎస్, టియుసిఐ, టిఎన్ టియుసి, బిఆర్ టియు, ఏఐయుటియుసి, ఇతర ఫెడరేషన్ల మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ విభాగమైన లేబర్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన అఖిల భారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ధర్నాలో పాల్గొని మద్దత్తును తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలుస్తున్న కార్మిక లోకాన్ని అణిచివేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ పరిశ్రమలలో యూనియన్లు లేకుండా చేసి.. పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలంగా నూతన లేబర్ కోడ్లు రూపొందించిందని దుయ్యబట్టారు. వీటిని అమలు చేసేందుకు 2025 డిసెంబర్ శీతాకాల సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిందని పేర్కొన్నారు. ఈ చట్టాల ద్వారా వెనకబడిన, బలహీన వర్గాల వరకు ఉద్యోగ అవకాశాలు ఈ చట్టాల ద్వారా అనేకమంది కార్మికులు వారి ఉద్యోగాలను కోల్పోతున్నారు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు కార్మికుల సిద్ధమవుతారని హెచ్చరించారు. ఉద్యోగ, సామజిక భద్రత, రక్షణ యూనియన్ హక్కులను దెబ్బతీస్తున్న నాలుగు కార్మిక కోడ్ లను వెంటనే రద్దు చేయాలనీ, వీబీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని, ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి లో ప్రైవేటు భాగస్వామ్యాన్ని నిలిపివేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, దశబ్దాలుగా కష్టపడి సంపాదించుకున్న కార్మికుల రక్షణను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూల్చివేసిందని అన్నారు. ఈ నిరసనలో కార్మిక సంఘాల ప్రతినిధులతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని కేంద్ర నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ నర్సయ్య, ఎం. శంకర్, ఏ. విజయ, చైతన్య, రాజశేఖర్ బలాపురం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, రమణ, నాగరాజు, సుదర్శన్ రెడ్డి, సప్పుడి భాస్కర్, నరసింహ యాదవ్, తూము మనోజ్,తూము రజినీకాంత్, జ్యోతి, జోజమ్మ,అనిత, సబియా, పి. శంకర్, రాములు, రజియా, శ్రీచిన్నారావు, వివిధ కార్మిక సంఘల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ల్యాంప్ సంస్థ డైరెక్టర్ సాల్మన్ పాల్

## ప్లాస్టిక్ వాడకం వలన పర్యవరణానికి ముప్పు

అమరావతి,ఫిబ్రవరి 12 ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని ప్లాస్టిక్ నిషేధించి జ్యూట్ బ్యాగ్,జూట్ వస్తువుల శిక్షణ పొందే మహిళలు ఆర్థికంగా ఎదగవచ్చుని ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలో బుధవారం ల్యాంప్ సంస్థ,జన చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు జ్యూట్ బ్యాగ్, జూటుతో తయారుచేసే వివిధ రకాల వస్తువుల రెండు నెలల శిక్షణ కార్యక్రమాన్ని సాల్మన్ పాల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సాల్మన్ పాల్ మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలు ఇంటి వద్ద నుండే జ్యూట్ వస్తువులను తయారు చేసుకోవచ్చని అవస్తువులను మార్కెటింగ్ చేయటం ద్వారా కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఉండవన్నారు.ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని ప్రతి ఒక్కరూ ఇంటినుండే ప్లాస్టిక్ నిషేధించి జ్యూట్ బ్యాగులను ఉపయోగించుకోవాలని కోరారు.జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఈశిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు.కార్యక్రమంలో ల్యాంప్ సంస్థ ప్రతినిధులు తురకా మంగయ్య,షేక్ బాజీ, గుడ్ షెఫర్డ్ సంస్థ ప్రతినిధి తండు లక్ష్మణ్,జన చైతన్య సమితి ప్రతినిధులు వెలితోటి అనిల్ కుమార్,షేక్ లియాఖత్ ఆలీ, శిక్షకురాలు షేక్ జుబేదా తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న కౌంటింగ్ ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధం

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 37 మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు,, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ బెల్లంపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 34 వార్డులకు గాను 17 టేబుల్స్ ఏర్పాటు చేసి 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, చెన్నూరు మున్సిపాలిటీకి సంబంధించి 18 వార్డులకు గాను 9 టేబుల్స్ ఏర్పాటు చేసి, 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని,లక్షెట్టిపేట మున్సిపాలిటీకి సంబంధించి 15 వార్డులకు గాను 8 టేబుల్స్ ఏర్పాటు చేసి 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, క్యాతనపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 22 వార్డులకు గాను 22 టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి 1 వేయి ఓట్ల చొప్పున 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి 60 వార్డులకు గాను 60 టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి 1 వేయి ఓట్ల చొప్పున లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 :** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ - సెటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో ఏర్పాటుచేసిన శిక్షణ సంస్థను జోనల్ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. రవీంద్రబాబు, కరీంనగర్ రీజనల్ హెడ్ అపర్ణరెడ్డి, ఆర్ - సెటి సంచాలకులు ఆశిష్ వార్లే, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మంచిర్యాల ప్రాంతంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణను అందించి ఉపాధి కల్పించే దిశగా అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో టాస్క్ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి శిక్షణ కోర్సులలో నిరుద్యోగ యువతకు నైపుణ్యత కల్పించడం జరుగుతుందని, రోబోటిక్, మిషనరీస్, ఎలక్ట్రికల్ ఇతర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని యువత స్వయం ఉపాధి




పొందాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.యువతకి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం ద్వారా లబ్ధిదారులకు 2 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాలెంటైన్స్ డే జరుపుకోవడం భారతీయ సంస్కృతి కాదు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు




**అంబర్‌పేట్‌ప్రజాబలంప్రతినిధి:** యువతలో వాలెంటైన్స్ డే వేడుకల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో కాచిగూడలోని బజరంగ్ సేన రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ వాలెంటైన్స్ డే జరుపుకోవడం భారతీయ సంస్కృతి కాదని పాశ్చాత్య సంప్రదాయం అని అన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ ఈ వేడుకల సాంస్కృతిక ప్రభావాల గురించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడి, ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఎంతైనా ఉందన్నారు.

వాలంటైన్స్ రోజున పబ్‌లు, హోటళ్లు, మాల్స్, రిసార్ట్స్ ఇతర వ్యాపార సంస్థలు వాణిజ్య ప్రయోజనాల కోసం విస్తృతంగా ప్రోత్సహిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాశ్చాత్య సాంస్కృతిక ఆచారాల ప్రభావాన్ని పరిమితం చేసే దిశగా విస్తృత చర్చ అవసరమని అభిప్రాయపడ్డారు.యువతను ఉద్దేశించి ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం యొక్క సమృద్ధమైన సాంస్కృతిక వారసత్వంపై గర్వించాలన్నారు. శివాజీ జయంతి, మహా శివరాత్రి వంటి పండుగలను ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రోత్సహించారు. భారతీయ సాంస్కృతిక విలువలను పాటించాలని హితవు పలికారు. సమావేశంలో తెలంగాణ ఉపాధ్యక్షుడు ప్రభు బిరాదర్, సంయుక్త కార్యదర్శి ఆర్తి మహేంద్రకర్, మనోజ్ మొగల్గిద్ద, ప్రవీణ్ యాదవ్, రమేశ్వర్ మిశ్రా, అజయ్ నాయుడు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి. హెచ్.ఎస్ హనుమాజీపేట పాఠశాలలో సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ జెడ్ పి హెచ్ ఎస్ హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సాధికారిక విభాగం జిల్లా కోఆర్డినేటర్ రోజా విద్యార్థులకు ముఖ్యమైన సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు, అనాథ పిల్లల కిడ్నాపింగ్, పిల్లలపై జరిగే వేధింపులు, గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న అక్రమ కార్యకలాపాలు అనే అంశాలపై విద్యార్థులకు సవివరంగా అవగాహన కల్పించారు. పిల్లలు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులలో చిక్కుకున్న టోల్ ఫ్రీ నెంబర్ 1098 డయల్ చేసి సహాయం పొందవచ్చు అని వివరించారు. ఈ నెంబర్ను ఏ ఏ సందర్భాలలో వాడుకోవాలి, ఎలా ఫిర్యాదు చేయాలనే విషయాలను సులభంగా అర్థమయ్యే విధంగా విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు.



ఈ కార్యక్రమంలో హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్నేని శ్రీకాంత్ రావు, గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ అదో లెసన్స్ సేఫ్టీ క్లబ్ కన్వీనర్ పద్మ, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై చైతన్యం పెరిగిందని పాఠశాల యాజమాన్యం అభిప్రాయపడింది.

# బహుజన సేన నాయకుడు జింక శ్రీధర్ జన్మదిన సందర్భంగా గ్రంథాలయానికి రాజ్యాంగ పుస్తకాల అందజేత.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ జన్మదినం సందర్భంగా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయానికి రాజ్యాంగ పుస్తకాలను బహుజన రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు విరాళంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించే మహత్తర గ్రంథం అని, దాని ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకొని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉండాలని పేర్కొన్నారు. జింక శ్రీధర్ జన్మదినంను పురస్కరించుకొని సామాజిక బాధ్యతగా గ్రంథాలయానికి రాజ్యాంగ పుస్తకాలను అందజేయడం సంతోషకరమని తెలిపారు. యువత రాజ్యాంగ స్ఫూర్తిని తెలుసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండ శ్యామ్, నేదూరి శ్రీకాంత్, లక్కీ దినకర్, గుడిసె శశి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సంకేపల్లి గ్రామంలో తాడిచెట్టు పై నుండి పడి గీతా కార్మికునికి తీవ్రగాయాలు. బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తుల వినతి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ అర్బన్ మండలం సంకె పల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నాగుల రాజేశం గౌడ్ (50) అనే గీత కార్మికుడు తాడిచెట్టు పైకి ఎక్కి తన వృత్తినీ నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా జారి కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, సంకేపల్లి గ్రామస్తులు వెంటనే ఆయనను సమీప ఆసుపత్రికి తరలించారు. బాధితునికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం రాజేశం గౌడ్ తీవ్ర గాయాలతో ఇబ్బంది పడుతున్నాడు. నాగుల రాజేశం గౌడ్ కొన్ని సంవత్సరాలుగా గీత వృత్తిని కొనసాగిస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడని గ్రామస్తులు పేర్కొన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన గీత కార్మికునికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ముమ్మిడివరం లో కార్మిక సంఘాల భారీ ర్యాలీ

ముమ్మిడివరం కార్మిక సంఘాలు పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ముమ్మిడివరం, కాట్రేనికోన, మురమళ్ల గ్రామాల్లో కార్మికులు భారీ ర్యాలీలు, రహదారులపై బైటాయింపు, మానవసరం కార్యక్రమాలు నిర్వహించారు.. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం 26వేలు చెల్లించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి,భవననిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలుచేయాలని,కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి తదితర డిమాండ్లు తో నిరశన కార్యక్రమాలు నిర్వహించారు..

సి. ఐ. టి. యి. ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, భవన నిర్మాణ కార్మికులు, కొబ్బరి వలపు కార్మికులు, ఆటో యూనియన్ సభ్యులు,నగర పంచాయతీ కాంటాక్ట్ వర్కర్లు, పారిశుధ్య కార్మికులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..

# పెన్షనర్ల బకాయిలు విడుదల కోసం కృషి చేస్తాం ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజాబలం)** ఖమ్మం రిటైర్డ్ ఉద్యోగుల ప్రాంతీయ సమావేశంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డిరాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాలుగు జిల్లాల సమావేశం ఈరోజు ఖమ్మం లోని పెన్షనర్స్ భవన్లో జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన ఉద్యమ కార్యచరణ సదస్సులో ఖమ్మం వరంగల్ నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో పెన్షనర్ల కోసం అదనపు నిధులు మంజూరి కోసం ముఖ్యమంత్రిని కలిసి వాటి మంజూరి కోసం కృషి చేస్తారని ఇటీవల ఆవేదనతో మృతి చెందిన రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాల ఆవేదనను తనను కలిసి వేసిందని ఈ విషయంపై స్వయంగా




ముఖ్యమంత్రి గారిని కలిసి తన వంతు పాత్రను చేస్తానని పెన్షనర్లు ఆందోళన చెందకుండా గాంధీయ పద్ధతిలో జరిగే ఉద్యమానికి తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ ఈరోజు హైదరాబాదులో జరిగిన ఆరోగ్య కార్డుల మంజూరీలో రాష్ట్ర ప్రభుత్వం కొంతవరకు చొరవ చూపిందని తమ సంఘం చూపిన మార్గదర్శకాలను అమలు చేయకపోతే రాష్ట్రంలోని 33 జిల్లాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త ఆందోళనకు ఈరోజు ఖమ్మం లో జరిగిన నాలుగు జిల్లాల సమావేశమే తొలి మెట్టని ఈ నెలలో సమస్యల పరిష్కారం కోసం శంఖారావం పూరిస్తామని 1,70,000 మంది పెన్షనలకు ప్రాతినిధ్యం వహిస్తున్న తమ విన్నపాలను పెడచెవిన పెడితే ప్రభుత్వానికి తగిన రీతిలో సమాధానం చెప్పడానికి రిటైర్డ్ ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈజిఆర్ వెస్లీ కోటేశ్వరరావు సూర్యాపేట జిల్లా లిఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొల్లు రాంబాబు శ్యాంసుందర్ రెడ్డి మహబూబా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మైస నాగయ్య ఈశ్వర్ కుమార్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వేణు జిల్లా నాయకులు ఆరు వెంకట్ నారాయణ ఉపేంద్రరావు సాంబశివరావు రమణ యాదవ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నిరసన టిఎస్ పిఈ జె ఎ సి









**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజాబలం)** ఖమ్మం అఖిలభారత కేంద్ర విద్యుత్ ఉద్యోగుల కార్మిక సంఘాలు ఇచ్చిన ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ తరపున ఖమ్మంలో జేఏసీ ఈరోజు విద్యుత్ సూపరెండెటెంట్ ఇంజనీర్ కార్యాలయంలో భోజనం విరామ సమయంలో నిరసన కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమంలో చైర్మన్ 1104 టి. శేషగిరి, కన్వీనర్ టీజీపిఈఏ ఇంజనీర్స్ అసోసియేషన్ ఏడిఈ ఆనంద్ సెక్రెటరీ జనరల్ 327 ఎం సత్యనారాయణ రెడ్డి కో కన్వీనర్ టిపిడిఈఏ డిప్లమో అసోసియేషన్ నాగమల్లేశ్వరరావు, వైస్ చైర్మన్ టీఎస్ ఈఏఈఏ అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ సిఐటియు ఎం ప్రసాద్ వైస్ చైర్మన్ 1535 ఎం శ్రీనివాస్ బీసీ అసోసియేషన్ తరపున ఏఈ నాగేశ్వరరావు ఓసి అసోసియేషన్ తరపున జి. నరేష్ కుమార్ ఎస్సీ మరియు ఎస్టి అసోసియేషన్ తరపున ఎడిఇ రామకృష్ణ, అకౌంట్స్ ఆఫీసర్ తరపున కృపాకర్ ముస్లిం మైనారిటీ తరఫున ఖాదర్ బాబా ఏడిఈ, అకౌంట్స్ అధికారులు మురళి శ్రీధర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు జేఏసీ తరఫున వినతి పత్రాన్ని ఖమ్మం సూపరిండెంట్ ఇంజనీర్ ఈ. శ్రీనివాస చారి కి డిఇటి బాబురావు కి కార్యాలయం వద్ద జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు అందజేసినారు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమం జరిగింది.

ప్రైవేటీకరణ వల్ల సాధారణ ప్రజలకు రైతులకు సబ్సిడీలు ఇవ్వలేమని దీనివలన ప్రగతి కుంటుపడుతుందని అంతేగాక ఈ ప్రభావం అన్ని రంగాలపై పడుతుందని కావున అనేక మందికి ఇబ్బంది కలగజేసే ప్రైవేటీకరణను తక్షణం ఉపసంహరించుకోవాలని మాట్లాడిన వక్తలు డిమాండ్ చేసినారు జేఏసీలో సభ్యులు ఉదయము 12 గంటలకు కార్యాలయ గేటు వద్ద నుండి ప్రదర్శనగా ఈ నిరసన కార్యక్రమానికి హాజరైనారు ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో కార్యాలయం వారు ఏడిఈ బాలాజీ, సంజీవ్ కుమార్, సీతారామయ్య, రవికుమార్, కిరీటా చారీ ,సీతయ్య, యుగంధర్ రామారావు,రజిని, కల్పన పలువురు ఇంజనీర్లు అకౌంట్స్ అధికారులు కార్యాలయ సిబ్బంది, ఆర్టిజన్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు రాబోయే రోజులలో ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి మెరుగైన జీతాలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా లేబర్ కోర్టులకు వ్యతిరేకంగా పోరాడవలసి ఉంటుందని తెలియపరిచారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com